


మా కలం - సామాన్యుడి బలం

# నంది

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

పత్రిక


## గోదావరి జలాల వినియోగంపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 218 | గురువారం 13 - 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


# మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

### ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ



భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 2లో

## ఒక్క ప్రకటన.. రూ.68,000 కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఉఫ్!

- చైర్మన్‌గా కొనసాగబోనన్న ఎన్.చంద్రశేఖరన్
- ఆయన నిర్ణయంతో టాటా షేర్లలో భారీ అమ్మకాలు
- రూ.68,119 కోట్లు తగ్గిన 17 టాటా కంపెనీల మార్కెట్ విలువ
- రూ.42,440 కోట్లు ఆవిరైన టీసీఎస్ మార్కెట్ విలువ
- రూ.9,304 కోట్లు కోల్పోయిన టైటన్

2లో






# గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు

- దీనిపై హైకోర్టుకు సిట్ నివేదిక అందచేత
- ఈ అక్రమాలపై వైసిపిని గట్టిగా నిలదీయాలి
- మంత్రులతో భేటీలో సిఎం చంద్రబాబు

వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో ఘోర తప్పిదాలు జరిగాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవలి కాలంలో ఇంత అన్యాయంగా జవాబపత్రాల ముల్యాంకనం ఎన్నడూ జరగలేదని.. మూడు సార్లు పేపర్లు దిద్దించడం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రూప్-1 పరీక్ష మూల్యాంకనంలో అక్రమాలకు సంబంధించిన నివేదికను హైకోర్టుకు సిట్ సమర్పించిందని.. దీనిపై వైసీపీని నిలదీయాల్సిందే అని మంత్రులకు సూచించారు. అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం మధ్యాహ్నం లంచ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో ఘోర తప్పిదాలు జరిగాయని సీఎం అన్నారు. మంత్రులు అందరూ సిట్ రిపోర్ట్‌పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. వైసీపీ నిర్వాకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. వాటిపై అసెంబ్లీలో కూడా చర్చిద్దామన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీలో ఎటువంటి తప్పులూ చేయలేదని, అంతా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. డీఎస్సీపై వైసీపీ శాసనమండలిలో లేవనెత్తితే దీటుగా సమాధానం చెబుదామన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని, ఆధారాలతో సహా నిరూపిద్దామని మంత్రులకు సూచించారు.

## ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు సంఖ్యా బలం ఉంటేనే వస్తుంది

- అసెంబ్లీకి రాని ఎమ్మెల్యలే అనర్హతను పరిశీలిస్తున్నాం 2లో
- అసెంబ్లీ ఆవరణలో 14,15 తేదీల్లో స్వాతంత్ర్య ఉత్సవాలు
- ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి



## విద్యార్థులపై బలప్రయోగం అంశం

ఝార్ఖండ్ విద్యార్థుల ఆందోళనల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు

నిరసనకారులపై ఎలాంటి బలప్రయోగం జరగలేదని స్పష్టీకరణ



# ఉప్పాడ తీరానికి రక్షణ కవచం..

## పవన్ సమక్షంలో మద్రాస్ ఐఐటీతో ఒప్పందం

- ఉప్పాడ తీరంలో సముద్రపు కోతకు చెక్
- పవన్ కల్యాణ్ చొరవతో రంగంలోకి మద్రాస్ ఐఐటీ
- రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు నిర్మాణం
- డిజైన్, డీపీఆర్, పర్యవేక్షణ బాధ్యతలు చూడనున్న ఐఐటీ-మద్రాస్
- ఈ ఏడాది నవంబర్ నుంచి పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు

2లో

కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న సముద్ర కోత సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. తీవ్రమైన కోత కారణంగా దెబ్బతింటున్న ఈ తీరాన్ని పరిరక్షించేందుకు ప్రతిష్ఠాత్మక ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో



## చంద్రబాబు ఒక విజనరీ లీడర్

నిజమైన అభివృద్ధికి చంద్రబాబు చిరునామా అన్న ద్రౌపది ముర్ము

ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంస

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నారన్న రాష్ట్రపతి 2లో



## జైల్లో రేపు విరూపాక్షిని పరామర్శించనున్న జగన్

ఇటీవల అరెస్ట్ అయి రిమాండ్ లో ఉన్న ఆలూరు మాజీ ఎమ్మెల్యే విరూపాక్షి జైలుకు వెళ్లి పరామర్శించనున్న జగన్



## రాజ్యసభను కుదిపేసిన "లుంగీవాలా" వివాదం



- తనను లుంగీవాలా అని పిలిచారంటూ బీజేపీ ఎంపీపై సీపీఎం ఎంపీ ఫిర్యాదు
- ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని, బ్రిట్టాస్ అబద్ధం చెబుతున్నారని సుస్మితా దేవ్ ఖండన 2లో
- ఒకరిపై మరొకరు హక్కుల ఉల్లంఘన నోటీసులు దాఖలు

# త్రిషను డిప్యూటీ సీఎం ఎప్పుడు చేస్తారు ?

## సీఎం విజయ్‌పై ఏఐఏడీఎంకే నేత సెటైర్

- తమిళనాడు సీఎం విజయ్‌పై ఏఐఏడీఎంకే నేత ఉదయకుమార్ వ్యంగ్యాస్త్రాలు
- సినిమా రంగంలోని వారికే ప్రభుత్వ పదవులు కట్టబెడుతున్నారని ఆరోపణ 2లో
- ఇటీవల త్రిషపై ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో తాజా ఘటన

తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్, ప్రముఖ నటి త్రిష కృష్ణన్‌ను ముడిపెడుతూ మరో రాజకీయ వివాదం చెలరేగింది. విజయ్‌తో అనేక చిత్రాలలో నటించిన త్రిషను ఎప్పుడు ఉప ముఖ్యమంత్రిని చేస్తారంటూ ఏఐఏడీఎంకే నేత, మాజీ మంత్రి ఆర్.బి.ఉదయకుమార్ చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. ఉదయకుమార్ మాట్లాడిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అందులో ఆయన, టీవీకే ప్రభుత్వం.. ముఖ్యమంత్రితో సన్నిహితంగా ఉన్నవారికే ప్రభుత్వ పదవులు కట్టబెడుతోందని ఆరోపించారు. ముఖ్యంగా, విజయ్ సినిమాలకు పనిచేసిన నిర్మాతలు, సాంకేతిక సిబ్బందిని ప్రభుత్వంలోని కీలక స్థానాల్లో నియమిస్తున్నారని విమర్శించారు.



## మేం 'టీ-హబ్' కడితే.. రేవంత్ 'అనుముల హబ్' కడుతున్నారు:



- సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడిపై కేటీఆర్ విమర్శల దాడి
- మేం టీ-హబ్ కడితే.. రేవంత్ 'అనుముల హబ్స్' తెస్తున్నారని ఎద్దేవా
- సీఎం సోదరుడి సంస్థకు రూ. 200 కోట్ల విలువైన భూమి కట్టబెట్టారని ఆరోపణ
- లక్ష మూలధనం ఉన్న కంపెనీకి భూ కేటాయింపులపై సమగ్ర విచారణకు డిమాండ్
- ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని, కోర్టును ఆశ్రయిస్తామని వెల్లడి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు అనుముల కొండల్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు

నంది పత్రిక

గురువారం 13 - 08 -2026

# విద్యార్థులపై బలప్రయోగం అంశం

ఝార్ఖండ్‌లో ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంకీర్ణ ప్రభుత్వానికి పూర్తి మద్దతు ప్రకటించింది. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఎటువంటి బలప్రయోగం జరగలేదని ఈ సందర్భంగా పార్టీ స్పష్టం చేసింది. ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, 'ఎగ్జామ్ మాఫియా'ను రక్షించేందుకే ఇదంతా చేస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. బుధవారం నాడు కాంగ్రెస్ మంత్రులు విలేకరులతో మాట్లాడుతూ, నిరసనలు తీవ్రరూపం దాల్చకముందే పేపర్ లీకేజీలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని వెల్లడించారు. రాష్ట్ర సీఐడీ విచారణకు బదులుగా సీబీఐ దర్యాప్తును బీజేపీ డిమాండ్ చేయడం వెనుక ఎగ్జామ్ మాఫియాను రక్షించాలనే దురుద్దేశం ఉందని వారు మండిపడ్డారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ ప్రభుత్వం యువత గొంతు నొక్కిందని వారు విమర్శించారు. 2015 నుంచి దేశవ్యాప్తంగా బీజేపీ పాలనలో 152 పేపర్ లీకేజీలు జరిగితే, సీబీఐ కేవలం 17 కేసులనే మాత్రమే విచారించిందని, వాటిలో ఒక్క కేసులోనూ శిక్షలు పడలేదని కాంగ్రెస్ గణాంకాలను ఉదహరించింది. కేంద్రం ఒత్తిడితోనే ఝార్ఖండ్ బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని, ఆగస్టు 10న శాంతియుతంగా సాగుతున్న నిరసనలను పక్కదారి పట్టించేందుకు బయటి వ్యక్తులను రంగంలోకి దించారని ఆరోపించింది. మరోవైపు, జేఎస్ఎస్‌సీ–సీజీఎల్ పరీక్షను రద్దు చేయాలని, జేపీఎస్‌సీ, జేఎస్ఎస్‌సీ నియామకాల్లోని అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని కోరుతూ విద్యార్థులు నిరసనలు కొనసాగిస్తున్నారు. అసెంబ్లీ ముట్టడికి యత్నించిన విద్యార్థులపై పోలీసులు వాటర్ కేనన్లు ప్రయోగించడంతో పాటు బలప్రయోగం చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. తాము విద్యార్థులతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారి డిమాండ్లలో చాలావరకు అంగీకరించామని ప్రభుత్వం పేర్కొంటుండగా, విద్యార్థులు మాత్రం ఈ వాదనను తోసిపుచ్చుతూ తమ పోరాటాన్ని సాగిస్తున్నారు.

# చంద్రబాబు ఒక విజనరీ లీడర్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా దక్షతపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని కొనియాడిన ఆమె... రాష్ట్రంలో నిజమైన అభివృద్ధికి ఆయనే అసలైన చిరునామా అని స్పష్టం చేశారు. సాంకేతికత, పాలన, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేపట్టిన సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా అమరావతి నిర్మాణానికి, ఐటీ, పారిశ్రామిక రంగాల పురోగతికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దూరదృష్టి కలిగిన నాయకత్వంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రపతి నుంచి వచ్చిన ఈ ప్రశంసలపై టీడీపీ శ్రేణులు, కూటమి నాయకులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తన కుటుంబంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి 'అమరావతి' కాఫీ టేబుల్ బుక్‌ను బహుకరించారు. ఆ పుస్తకంలోని రాజధాని అమరావతి విశేషాలు, ఫొటోలను రాష్ట్రపతి ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టిని కొనియాడుతూ, ఆయన నిజమైన అభివృద్ధికి చిరునామా అని, ఒక విజనరీ లీడర్ అని రాష్ట్రపతి ప్రశంసల వర్షం కురిపించారు. అంతేకాకుండా, ఎంపీ అప్పలనాయుడి నిబద్ధతను రాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. పార్లమెంట్ సమావేశాలకు ప్రతిరోజూ సైకిల్‌పై రావడం, 100 శాతం హాజరు నమోదు చేసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. సంస్కారం, నిరాడంబరత కలిగిన అప్పలనాయుడిని చూస్తుంటే "నన్ను నేను చూసుకున్నట్లే ఉంది" అని అన్నారు.

# త్రిషను డిప్యూటీ సీఎం ఎప్పుడు చేస్తారు?..

ఆలయ ట్రస్టీ, న్యూఢిల్లీలో తమిళనాడు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, సీఎం వ్యక్తిగత కార్యదర్శి, రాష్ట్ర ఫిల్మ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ హెడ్, ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన వారిని ఉదహరించారు. ఈ క్రమంలోనే, త్రిషను ఎప్పుడు డిప్యూటీ సీఎం చేస్తారంటూ ఆయన ఎద్దేవా చేశారు. నటి త్రిషను ఉద్దేశించి ద్వంద్వార్థాలతో వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై డీఎంకే నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను అరెస్ట్ చేసి, విచారణ అనంతరం విడుదల చేసిన కొన్ని రోజులకే ఈ కొత్త వివాదం తలెత్తడం గమనార్హం. అయితే, తాను రాష్ట్రానికి కావేరి జలాల గురించి మాత్రమే మాట్లాడానని, తన వ్యాఖ్యలకు ఒకే అర్థం ఉందని అప్పట్లో ఉదయనిధి స్పష్టం చేశారు. ఇప్పుడు ఉదయకుమార్ వ్యాఖ్యలతో త్రిష పేరు మరోసారి తమిళ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# రాజ్యసభను కుదిపేసిన "లుంగీవాలా" వివాదం

రాజ్యసభలో బుధవారం 'లుంగీవాలా' వివాదం తీవ్ర దుమారం రేపింది. తనను ఉద్దేశించి బీజేపీ ఎంపీ సుస్మితా దేవ్ ఈ పదాన్ని ఉపయోగించారని కేరళకు చెందిన సీపీఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ఆరోపించడంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. సోమవారం నాడు సభలో తాను ఆదాయపు పన్ను సవరణ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న సమయంలో, పంచె కట్టుకుని ఉన్న తనను చూసి వెనుక సీటులో కూర్చున్న సుస్మితా దేవ్ పదేపదే 'లుంగీవాలా' అని సంబోధించారని బ్రిట్టాస్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇది దక్షిణాది సంస్కృతిని, మలయాళీలను అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను గర్వించదగ్గ భారతీయుడినని, దక్షిణాది వాడినని పేర్కొంటూ, ఈ వ్యాఖ్యలపై సుస్మితా దేవ్‌పై హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ ఆరోపణలను సుస్మితా దేవ్ తీవ్రంగా ఖండించారు. తాను అసోంకు చెందిన బెంగాలీనని, వివిధ రాష్ట్రాల వస్త్రధారణ పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు. బ్రిట్టాస్ అసత్యాలు చెబుతున్నారని, ఏ విచారణలోనైనా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, మతపరమైన గుర్తింపులపై బ్రిట్టాస్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై ఆమె కూడా ప్రివిలేజ్ నోటీసు దాఖలు చేశారు. ఈ వివాదంపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. కొందరు ఎంపీలు పార్లమెంట్ వెలుపల పంచెకట్టుతో నిరసన తెలిపారు. సభా నాయకుడు జె.పి. నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు జోక్యం చేసుకుని, సభా మర్యాదలను కాపాడాలని సభ్యులను కోరారు. సభ్యులు ఒకరి సాంస్కృతిక సంప్రదాయాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయవద్దని సూచించిన చైర్మన్, ఇరుపక్షాలను తన ఛాంబర్‌కు పిలిచి సమస్య పరిష్కారానికి ప్రయత్నించారు. ప్రస్తుతం ఇరుపక్షాలు అందజేసిన హక్కుల ఉల్లంఘన నోటీసులు చైర్మన్ పరిశీలనలో ఉన్నాయి.

# జైల్లో రేపు విరూపాక్షిని పరామర్శించనున్న జగన్



వైసీపీ అధినేత జగన్ రేపు కర్నూలు జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నారని వైసీపీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల అరెస్ట్ అయి రిమాండ్ లో ఉన్న ఆలూరు మాజీ ఎమ్మెల్యే విరూపాక్షి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు, వారికి అండగా నిలిచేందుకు జగన్ ఈ పర్యటన చేపడుతున్నారు. పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లా జైలులో ఉన్న పార్టీ నాయకులను జగన్ పరామర్శించనున్నారు. పార్టీ శ్రేణులకు ధైర్యం చెప్పబోతున్నారు. వైసీపీ శ్రేణులకు ఏ చిన్న కష్టం వచ్చినా వైసీపీ అగ్రనాయకత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని... చట్టపరంగా, పోరాటాల ద్వారా ఈ కక్షసాధింపు చర్యలను తిప్పికొడతామని చెప్పడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# మేం 'టీ-హబ్' కడితే.. రేవంత్ 'అనుముల హబ్' కడుతున్నారు:

తన విమర్శల దాడిని మరింత ఉద్ధృతం చేశారు. సీఎం సోదరుడికి సంబంధముందని ఆరోపిస్తున్న టెస్సారక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూ కేటాయింపుల విషయంలో రూ. 200 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి 'అనుముల హబ్స్' ఏర్పాటులో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బుధవారం ఈ అంశంపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కేటీఆర్ స్పందించారు. "తాము నిజమైన స్టార్టప్‌ల అభివృద్ధి కోసం టీ–హబ్ నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం కుటుంబ సభ్యులతో నడిచే, సున్నా ఆవిష్కరణలు, సున్నా ఉద్యోగులతో కూడిన స్కామ్.. అదేనండీ స్కీమ్ అయిన 'అనుముల హబ్స్' సృష్టిస్తున్నారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు, ఎలాంటి ప్రశ్నలు లేకుండా చౌక ధరకే ప్రభుత్వ భూమిని కేటాయిస్తారు. సున్నా పెట్టుబడితో రాత్రికి రాత్రే రూ. 200 కోట్లు సంపాదించినందుకు అనుముల కొండల్ రెడ్డిని 'శతాబ్దపు ఆవిష్కర్త'గా ప్రకటించాలి" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. కేవలం రూ. లక్ష చెల్లింపు మూలధనం, సున్నా ఉద్యోగులు ఉన్న కంపెనీకి అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. సుమారు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకే, అంటే గజం రూ. 3,700 చొప్పున కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల నుంచి కోట్లాది రూపాయలు సంపాదించే ఈ మ్యాజిక్ ట్రిక్‌ను కేవలం అనుముల కుటుంబానికే పరిమితం చేయకుండా తెలంగాణ యువతకు కూడా నేర్పించాలని మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డిలను ఉద్దేశించి అన్నారు. టెస్సారక్ట్ సంస్థతో సీఎం సోదరుడికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు చేసిన ప్రకటనను కేటీఆర్ తప్పుబట్టారు. కొండల్ రెడ్డి లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో, యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్‌లో ఆయన్ను టెస్సారక్ట్ ఛైర్మన్‌గా గుర్తించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ భూ కేటాయింపులకు సంబంధించిన జీవో, భూమి విలువ, అర్హత ప్రమాణాలు, పెట్టుబడి ప్రతిపాదనలు వంటి అన్ని పత్రాలను ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని, దీనిపై ముందుగా గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, అవసరమైతే లోకాయుక్తను, న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. వాస్తవాలు వెలుగులోకి వచ్చి, బాధ్యులను శిక్షించే వరకు ఈ అంశాన్ని వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు.

# పాలించే 'ప్రభువు' కాదు, కలిసి పనిచేసే 'గుంపు మేస్త్రి'!



తెలంగాణ సమాజంలో దశాబ్దాలుగా అధికారం అంటే 'పాలించడం' అనీ, నాయకుడు అంటే 'ప్రభువు' అనే భావజాలం బలంగా నాటుకుపోయింది. ఈ నేపథ్యంలో, ప్రజల్లోంచి వచ్చిన నాయకుడు, తెలంగాణ మట్టి వాసన తెలిసిన పోరాట యోధుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా తనను తాను 'గుంపు మేస్త్రీ'గా అభివర్ణించుకోవడం కొందరికి కొత్తగా, మరికొందరికి ఆశ్చర్యంగా అనిపించింది. దశాబ్దాల రాజకీయ భాషకు భిన్నంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న తీరు, స్పందిస్తున్న తీరు, ప్రజలను కలుపుకుపోతున్న తీరు సామాన్యులకు చేరువయ్యింది. తన సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచి ప్రజల అవసరాలే కేంద్రంగా ప్రజోపయోగ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ జననాయకుడిగా నిరూపించుకున్నారు రేవంత్‌రెడ్డి. ఆయన వ్యాఖ్యలను ఆసరాగా చేసుకుని కొందరు ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని 'గుంపు మేస్త్రీ' అని సంబోధిస్తూ ఆ పదాన్ని అవహేళన చేస్తున్నారు. శ్రమించి పైకొచ్చిన నాయకుడిని, జనంలోంచి ఎదిగిన నేతను అలా హేళన చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి, దొరతనపు అహంకారానికి, గడీల మనస్తత్వానికి నిదర్శనం. దొరతనంతో ప్రజలను ఏలాలనుకునే అహంకారపు విధానాలకు కాలం చెల్లిందనీ, ప్రజల కష్టాల్లో తోడూ నీడై నిలుస్తూ, శ్రమనే అభివృద్ధికి మూలాధారంగా భావిస్తూ, ప్రజా చైతన్యాన్ని సన్మార్గంలో నడిపించే 'గుంపు మేస్త్రీ' భావజాలమే తెలంగాణ స్వేద సంస్కృతికి, ప్రజాస్వామ్య రక్షణకు నిజమైన ప్రతీక అనీ తెలంగాణ సమాజం భావించింది. ఇది చరిత్రలో ఎన్నోసార్లు నిరూపితమైంది కూడా. మన తెలంగాణ గడ్డ శ్రమకు, స్వేదానికి పట్టంగట్టే నేల. ఇక్కడ కోటలు, రాచరికాలు నిలబడలేదు. చెమట చుక్కల పునాదులపై నిర్మించబడే సమాజమే నిలబడింది. ఒక భవనాన్ని నిర్మించడానికి ఇటుకలు పేర్చే కూలీల నుంచి సిమెంట్ కలిపే పనివారి వరకు అందరినీ సమన్వయం చేస్తూ, సరైన దిశానిర్దేశం చేసి నిర్మాణాన్ని పూర్తిచేసే బాధ్యత మేస్త్రీదే. అందుకే మేస్త్రీ అనేది కేవలం ఒక వృత్తిని సూచించే పదం కాదు. సమష్టి శక్తిని ఒకే లక్ష్యం వైపు నడిపించే నాయకత్వానికి, శ్రమ సంస్కృతికి ప్రతీక. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనను తాను 'గుంపు మేస్త్రీ'గా అభివర్ణించుకోవడం వెనుక ఇదే భావన ఉంది. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో తాను ఒక ప్రధాన శ్రామికుడినే తప్ప ప్రభువును కాదని ఆయన పలు సందర్భాల్లో స్పష్టం చేశారు. పాలనను దొరతనానికి ప్రతీకగా కాకుండా, ప్రజలందరూ కలిసి చేసే ఒక నిర్మాణాత్మక ప్రక్రియగా నిర్వచించిన తీరు ఆయనలోని శ్రమ సంస్కృతి తాత్వికతను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. 'గుంపు' అనేది ప్రజలకు ప్రతీక అయితే, 'మేస్త్రీ' ఆ ప్రజల ఆకాంక్షలకు రూపమిచ్చే సమన్వయకర్తకు ప్రతీక. ప్రజాస్వామ్యం ఒక వ్యక్తి సంకల్పంతో నడిచే వ్యవస్థ కాదు. ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కార్మికులు, యువత, పలు రంగాల నిపుణులు, కోట్లాది మంది ప్రజలు కలిసి ఒక సమష్టి శక్తిగా మారినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. ఆ సమష్టి సంకల్పానికి దిశానిర్దేశం చేస్తూ, అందరినీ ఒకే లక్ష్యం వైపు నడిపిస్తూ, రాష్ట్ర నిర్మాణానికి రూపురేఖలు ఇవ్వడమే నిజమైన నాయకత్వం. ఒక్క వ్యక్తి కృషి కంటే అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకత్వమే గొప్ప ఫలితాలను ఇస్తుంది. 'గుంపు మేస్త్రీ' అనే భావన కూడా ఇదే తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఒక భవనం నాణ్యతకు మేస్త్రీ ఎంతగా బాధ్యత వహిస్తాడో, ఒక రాష్ట్ర పునర్నిర్మాణం కూడా అంతే బాధ్యతతో ముందుకు సాగాలి. మేస్త్రీ ఎప్పుడూ ఏసీ గదుల్లో కూర్చొని ఆదేశాలు ఇవ్వడు. ఎండనకా, వాననకా పని జరిగే చోటే ఉండి పర్యవేక్షిస్తాడు. అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాడు. బలహీనమైన పునాదులను బలోపేతం చేసి, బలమైన నిర్మాణానికి పునాది వేస్తాడు. అదే విధంగా ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను అర్థం చేసుకొని, ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ, సమష్టి కృషితో రాష్ట్రాన్ని ముందుకు నడిపించే బాధ్యత నాయకుడిదే. గత పాలకులు ప్రజలను తమ శాసనాలకు లొంగి ఉండే పాలిత వర్గంగా చూశారు. కానీ రేవంత్‌రెడ్డి నాయకత్వం ప్రజలను రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములుగా మారుస్తోంది. ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు మాత్రమే తనను తాను 'గుంపు మేస్త్రీ' అని ధైర్యంగా చెప్పుకోగలడు. నాడు ఒక పార్టీ కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ఆరంభించి, జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, నేడు ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం వ్యక్తిగత విజయగాథ మాత్రమే కాదు. శ్రమను గౌరవించే సంస్కృతి, ప్రజా ఉద్యమాల స్ఫూర్తి, ప్రజాస్వామ్యం అందించే సామాజిక చలనశీలతకు ఇదొక చారిత్రక వ్యక్తీకరణ. శ్రమ, క్రమశిక్షణ, ప్రజల విశ్వాసం కలిస్తే సాధారణ మనిషి కూడా అత్యున్నత స్థాయికి చేరుకోగలడనే సత్యాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్థానం నిరూపిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 'తెలంగాణ పునర్నిర్మాణం' అనే గొప్ప యజ్ఞంలో మేమంతా భాగస్వాములమే. ఒక మేస్త్రీ నిర్మాణ పనిలో ప్రతి కార్మికుడి శ్రమను సమన్వయం చేస్తూ లక్ష్యాన్ని చేరుకున్నట్లే, ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రివర్గం, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల సహకారంతో ఒకే లక్ష్యం కోసం కృషి చేస్తున్నాం.

# మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

# ఒక్క ప్రకటన.. రూ.68,000 కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఉఫ్!

టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ నిర్ణయం టాటా గ్రూప్ షేర్లపై తీవ్ర ప్రభావం చూపింది. ఆయన మళ్లీ ఛైర్మన్‌గా కొనసాగేందుకు ఆసక్తి చూపడం లేదన్న వార్తతో బుధవారం టాటా గ్రూప్ షేర్లలో భారీ అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో గ్రూప్‌లోని 17 లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ ఏకంగా రూ.68,119 కోట్లు ఆవిరైంది. చంద్రశేఖరన్ నిర్ణయం వెలువడిన వెంటనే ఇన్వెస్టర్లలో ఆందోళన మొదలైంది. టాటా గ్రూప్‌లోని కీలక కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా గత సెషన్‌లో దాదాపు రూ.27 లక్షల కోట్లుగా ఉన్న మొత్తం మార్కెట్ విలువ.. బుధవారం రూ.26.32 లక్షల కోట్లకు పడిపోయింది. ఈ పతనంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ముందుంది. కంపెనీ మార్కెట్ విలువ ఒక్కరోజులో రూ.42,440 కోట్లు తగ్గింది. షేరు 4.79 శాతం పడిపోయి రూ.2,323.30 వద్ద ముగిసింది. టైటాన్ మార్కెట్ విలువ రూ.9,304 కోట్లు తగ్గింది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ రూ.4,898 కోట్లు, టాటా స్టీల్ రూ.4,745 కోట్లు కోల్పోయాయి. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, టాటా పవర్, ఇండియన్ హోటల్స్ కూడా నష్టపోయాయి. అయితే అన్ని టాటా షేర్లూ పడిపోలేదు. టాటా మోటార్స్ మార్కెట్ విలువ రూ.1,786 కోట్లు పెరిగింది. టాటా క్యాపిటల్ రూ.700 కోట్లు, టాటా కెమికల్స్ రూ.167 కోట్లు, వోల్టాస్ రూ.66 కోట్లు తమ మార్కెట్ క్యాపిటల్‌కు జోడించాయి. చంద్రశేఖరన్ తన పదవీకాలం ముగిసిన తర్వాత మళ్లీ ఛైర్మన్‌గా కొనసాగబోనని ప్రకటించారు. పునర్నియామకంపై ఏర్పడిన అనిశ్చితి నేపథ్యంలో వారసత్వ ప్రణాళికపై బోర్డు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

## వైసిపి హయాంలో గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు

తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. అగ్రెసీవ్‌గా ముందుకు వెళదామని, వైసీపీ నేతలను అసెంబ్లీకి రమ్మని సవాల్ చేయాలన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట డ్రామాలాడితే ప్రజలు నమ్మరని చెప్పుకొచ్చారు. రాని, అర్హత లేని ప్రతిపక్ష హోదాను ఎవరిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గతంలో వైసీపీ అధికారంలో ఉండగా.. 23 మంది ఉంటే నలుగురిని లాగేస్తే ప్రతిపక్షహోదా టీడీపీకి పోతుందని జగన్ చెప్పారని, ఇప్పుడు ఆ మాటలను మరిచిపోయారని మంత్రులు తెలిపారు. సోషల్ మీడియాలో ఆనాటి జగన్ మాటలు నేటికీ చక్కర్లు కొడుతున్నాయని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్–1 అక్రమాలపై శాసనమండలిలో దుమ్ముదులుపుతామని మంత్రులు అన్నారు. ఈ సందర్భంగా సిట్ నివేదికను తెలుగులోకి అనువదించి మరీ మంత్రులకు సీఎంవో అధికారులు వివరించారు.

# ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు సంఖ్యా బలం ఉంటేనే వస్తుంది

ప్రతిపక్షం అనేది ఒక హోదా..., అది సరిపడా సంఖ్యాబలం ఉంటేనే దక్కుతుందని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. అది కోరుకుంటే వచ్చేది కాదని అన్నారు. పరోక్షంగా వైసిపి డిమాండ్‌పై స్పీకర్ స్పందించారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సాయంత్రం పూట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్య్ర ఉద్యమ ఘట్టాలను ప్రదర్శిస్తామన్నారు. పోలీసు బ్యాండ్‌తో పాటు సంస్కృతిక కార్యక్రమాలను.. ఆ రెండు రోజుల పాటు అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహిస్తామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరు కావడం లేదని.. అలాంటి వారికి జీతాలు ఎందుకు ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరుకాకపోవడమేంటన్నారు. సభకు రాని వారికి వేతనాలు ఇవ్వకూడదని.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరిగి చట్టం తీసుకురావాలని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకున్నారు?కొందరు సభ్యుల దొంగ సంతకాలను అరికట్టేందుకే ఫేస్ రికగ్నిషన్ పెట్టాం. 6 నెలల పాటు సభకు రాకుంటే అనర్హత వేటు వేసే అంశం చర్చల స్థాయిలో ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో చూస్తున్నాం. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపుపై సాధారణ పరిపాలన శాఖతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అయ్యన్న తెలిపారు. ఆరు నెలలుగా అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం వివిధ స్థాయిలో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లామని.. తమకు ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో వేచి చూస్తున్నామని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రాని సభ్యులకు కొత్త ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఫ్లాట్స్ కేటాయించాలా. అని ప్రశ్నించారు. ఈ విషయంపైనా ప్రభుత్వ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటా మని తెలిపారు. ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపు జీఏడీపై తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అసెంబ్లీకి రాని వారు ఎమ్మెల్యేగా ఎందుకని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఒకే లిఫ్ట్ ఉన్నందున పెద్ద వయస్సు ఉన్న వారు కింది అంతస్తులు కోరుకునేవారని ప్రస్తావించారు. అమరావతిలో మాత్రం ఎక్కువ లిఫ్ట్‌లు అందుబాటులో ఉండటం, వెంటిలేషన్, కాలుష్యం తక్కువ తదితర కారణాలతో పెద్ద వయస్సు ఎమ్మెల్యేలు పై అంతస్తులను కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

# ఉప్పాడ తీరానికి రక్షణ కవచం..

బుధవారం మంగళగిరిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ప్రాజెక్టు కింద రూ.323 కోట్ల వ్యయంతో ఉప్పాడ తీరంలో రక్షణ గోడ నిర్మించనున్నారు. కేంద్ర ప్రభుత్వ విపత్తు నిర్వహణ నిధి (ఎన్డీఎంఎఫ్) ఆమోదంతో చేపట్టనున్న ఈ పనులకు ఐఐటీ మద్రాస్ సాంకేతిక సారథ్యం వహించనుంది. రక్షణ గోడకు అవసరమైన డిజైన్, సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) రూపకల్పనతో పాటు, నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యతలను కూడా ఐఐటీ నిపుణులే చూడనున్నారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్డీఎంఏ) నోడల్ ఏజెన్సీగా, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా వ్యవహరించనున్నాయి. తీర కోత తీవ్రత, సముద్రపు నీటి ప్రవాహాలు, అలల ప్రభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, ఉప్పాడ తీరానికి అత్యంత అనువైన, పటిష్ఠమైన రక్షణ చర్యలను ఐఐటీ బృందం సూచించనుంది. ఈ ఒప్పందంతో ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రక్రియ పూర్తయినందున, వచ్చే నవంబర్ నుంచి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలు, మత్స్యకారుల రక్షణకు ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్, ఐఐటీ మద్రాస్ ఓషన్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎస్.ఎ.సన్నాసిరాజ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖతీబ్ కౌసర్ బానో, ఏపీ మారిటైమ్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్ జి.వి.రాఘవరావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# నంద్యాల 'అన్నా క్యాంటీన్'ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**ఆహార నాణ్యత, పరిశుభ్రతను స్వయంగా పరిశీలించిన మంత్రి ఫరూక్**
**భోజనం చేస్తున్న నిరుపేదలతో మాట్లాడి అభిప్రాయాలు సేకరణ**
**నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు ఆదేశం**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 12 ( నంది పత్రిక )** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి పర్యటనలో భాగంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న 'అన్నా క్యాంటీన్'ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా క్యాంటీన్‌లో సిద్ధం చేస్తున్న వంటకాల నాణ్యతను, కిచెన్ పరిసరాల పరిశుభ్రతను మంత్రి ఫరూక్ స్వయంగా పరిశీలించారు. అనంతరం క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న సామాన్యులు, ఆసుపత్రికి వచ్చిన రోగుల బంధువులతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ నేరుగా మాట్లాడి, ఆహార రుచి, నాణ్యత మరియు సదుపాయాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పేదలు, దినసరి కూలీలు, ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులు, వారి బంధువులు ఆకలితో అలమటించకూడదనే ఉన్నత లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'అన్నా క్యాంటీన్ల'ను పునఃప్రారంభించిందని తెలిపారు. క్యాంటీన్‌లో ప్రతీ రోజూ పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆహార విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు అన్నా క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎల్ నినో పరిస్థితులపై రైతులకు శాస్త్రవేత్తల సూచనలు







## ఆశల ఊహల్లో అన్నదాతలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 12:** ఆశల ఊహల్లో అన్నదాతలు విహరిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నప్పటికీ రైతులు అడప దడపాగా బోరు బావుల క్రింద, మెట్ట ప్రాంతాల కింద డ్రై షోయింగ్ విధానంలో ఇప్పటికే రెండు వేల ఎకరాలకు పైగా వరిని సాగు చేశారు. శ్రీశైలం డ్యాం లో వరద నీరు ఉదృతంగా వస్తున్నాయని, ఈ కారణంగా ఎప్పుడైనా కర్నూలు కడప కాల్వకు నీరు వచ్చే అవకాశం ఉందని రైతులు గంపెడాశతో ఎదురుచూస్తున్నారు. శ్రీశైలం డ్యాంలో నీరు నిండితే కిందికి వదలక ఏం చేస్తారంటూ రైతాంగం ధీమాతో ఉంది. ఎల్ నీనో ప్రభావం కారణంగా గ్రామాలలో సాగునీటి కొరత తీవ్రంగా ఉందని, ఈ కారణంగా ఖరీఫ్ సీజన్లో వరి సాగుకు రైతులు ఆశలు వదులుకోవాల్సిందే అంటూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా తెగేసి చెబుతున్నారు. రైతులు ప్రత్యామ్నాయంగా ఆరుత డి పంటలు వేసుకోవాలని ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన మేరకు శాస్త్రవేత్తలు గ్రామాలలో పర్యటించి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలోని సోమయాజులపల్లి, భోజనం గ్రామాల్లో నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ( ఆర్ ఏ ఆర్ ఎస్) శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావంపై బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎఆర్ఎస్ ఎల్ నినో కంబ్యాక్ట్ టీం శాస్త్రవేత్తలు డా. మంజునాథ్, డా. రవి ప్రకాష్ రెడ్డి, డా. మోహన్ విష్ణువర్ధన్, డా. అశోక్ కుమార్ రైతులకు వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునే చర్యలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై సూచనలు చేశారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లోనూ ఎల్ నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున వరి నారుమడులు వేయవద్దని, తక్కువ నీటితో, తక్కువ కాలవ్యవధిలో పూర్తయ్యే పంటలను సాగు చేయాలని సూచించారు. కొర్రకందులు, కొర్రఆముదం, జొన్నకందులు వంటి అంతర, మిశ్రమ పంటలను వేసుకోవాలని రైతులను ప్రోత్సహించారు. మొక్కజొన్న, సోయాబీన్ తదితర పంటలు బెట్ట పరిస్థితులకు గురైతే 0.5 శాతం నెపొటాషియం నైట్రేట్ లేదా 19:19:19 ద్రావణాన్ని పిచికారీ చేయాలని తెలిపారు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో బెట్ట పరిస్థితులను తట్టుకునేందుకు తగిన నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. సజ్జ ఏబీవి -04, మినుము, కొర్ర, ఆముదం ఐ సి హెచ్ -5, ఐ సి హెచ్-55 రకాలను సాగుకు ఎంపిక చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పిఎండిఎస్ కిట్లు, పెలటైజేషన్ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. పంటల బీమా చేసుకునేందుకు ఆగస్టు 15 చివరి గడువు కావడంతో రైతులు తమ రుణ బ్యాంకులు లేదా మీ సేవ కేంద్రాల్లో వెంటనే పంట బీమా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, ప్రియాంక, ఉసేనమ్మ, ఓంకారేశ్వర దేవస్థానం చైర్మన్ చెన్నారెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# జూనియర్ డాక్టర్ల సమస్యలను పరిష్కరిస్తాం








**మంత్రి ఎన్ఎండి ఫరూక్**
**నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి ఫరూక్ కి వినతిపత్రం అందజేసిన జూనియర్ డాక్టర్లు**
**జూడాల డిమాండ్ల పై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 12 ( నంది పత్రిక )** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి పర్యటనలో భాగంగా విచ్చేసిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (ఏపీ జూడ ) ప్రతినిధులు, జూనియర్ డాక్టర్లు నేరుగా కలిసి తమ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, టీచింగ్ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న ఇంటర్న్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ (పీజీలు), సూపర్ స్పెషాలిటీ పీజీలు, సీనియర్ రెసిడెంట్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, సమ్మె (స్టేటవైడ్ స్ట్రైక్) కారణాలను జూనియర్ డాక్టర్లు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. తమకు న్యాయం చేయాలని, గౌరవప్రదమైన రీతిలో సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. జూనియర్ డాక్టర్ల సమస్యలపై స్పందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వైద్య రంగానికి, ప్రజారోగ్యానికి జూనియర్ డాక్టర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని తెలిపారు . జూనియర్ డాక్టర్ల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి మరియు సంబంధిత ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా సానుకూల పరిష్కారం లభించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు, హాస్పిటల్ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 50 మంది లబ్ధిదారులకు రూ. 43 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవి..



**నంది ప్రతినిధి, ఆగస్టు 12, కడప జిల్లా.** కడప నగర్ లోని ద్వారకా నగర్ లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి 50 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 43 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిది సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్నవారి కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం - రాయలసీమ భాగస్వామ్యం (ప్రత్యేక సంచిక)

**ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచించిన దర్శనం(నాటిక వ్యాసాలు) గ్రంధాల ఆవిష్కరణ...రెడ్యం కు ఆహ్వానం.**



**నంది పత్రిక ప్రతినిధి కడప ఆగస్టు 12** వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం - రాయలసీమ భాగస్వామ్యం (ప్రత్యేక సంచిక),ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచించిన దర్శనం(నాటక వ్యాసాలు) గ్రంధాల ఆవిష్కరణ 2026 ఆగష్టు 23వ తేది ఆదివారం ఉదయం 10:00 గంటలకు కడప నగరంలోని సి.పి.బ్రౌన్ బాషా పరిశోదన కేంద్రంలో వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మీరు తప్పక హాజరు కావాలని వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి బుధవారం ఉదయం ఖాజీపేట మండలం, దుంపలగట్టు లోని వారి స్వగృహం లో వైఎస్సార్ కడప జిల్లా రచయుతల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి,సాహిత్య విమర్శకులు డా॥ జి.వి. సాయిప్రసాద్, సాహిత్య పరిశోదకులు డా॥ కొప్పోలు రెడ్డిశేఖర్ రెడ్డి, మధుర కవి డా॥ వెల్లాల వెంకటేశ్వర చారి, రాయలసీమ సాహిత్య పరిశోదకుడు డావ తవ్వా వెంకట సుబ్బయ్య లు ఆహ్వానం పలికారు. మీరందరూ రావడం మాకు సంతోషంగా ఉందని రెడ్యం వారిని ఆహ్వానించి... గ్రంధాల ఆవిష్కరణ కు తప్పక వస్తానని రెడ్యం వినమ్రంగా వారికి తెలిపారు.రెడ్యం ను వారందరూ ఘనంగా సన్మానించారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన కడప తాలూకా సి ఐ జి రాజేంద్రనాథ్ యాదవ్,...



**నందిని ప్రతినిధి, ఆగస్టు 12, కడప జిల్లా.** జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు కడప తాలూకా సి. ఇ. జి రాజేంద్రనాథ్ యాదవ్ అయితే సర్కిల్ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించుకోరాదు. యూనిఫాం తప్పనిసరిగా ధరించి ఆటో నడపాలి. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. తప్పనిసరిగా ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. డ్రైవర్ సీటు పక్కన అదనపు సీటు పెట్టుకుని ప్రయాణికులు ఎక్కించుకోరాదు. మోటార్ వాహనాలు చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 11 అఖిల భారత పోలీస్ గేమ్స్-2026 హాలో అత్యంతమ ప్రతిభతో సత్తా చాటిన పోలీస్ సిబ్బంది నీ..



**నంది ప్రతినిధి, క్రైమ్ న్యూస్, ఆగస్టు 12, కడప జిల్లా..** తెలంగాణలోని హైదరాబాద్ నగరం, గచ్చిబౌలిలో 23.07.2026 నుండి 30.07.2026 వరకు నిర్వహించిన 11వ అఖిల భారత పోలీస్ గేమ్స్-2026 లో కడప జిల్లా పోలీస్ సిబ్బంది విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. క్రీడల్లో అత్యంతమ ప్రదర్శన కనబరిచిన పోలీస్ సిబ్బంది ప్రొద్దుటూరు 3 టౌన్ పి. ఎ స్. మహిళా కానిస్టేబుల్ పి. శివకుమారి, ప్రొద్దుటూర్ 2 టౌన్ ఎ స్. ఇ. ఎ స్ మహబూబ్ బాషా, ప్రొద్దుటూర్ ట్రాఫిక్ పిఎస్ కానిస్టేబుల్ ఎ స్. పి. మహబూబ్ బాషా లను జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ ఐపీఎస్ వారు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ ఐపీఎస్ వారు మాట్లాడుతూ వారి విజయాలు మరియు ప్రతిభతో జిల్లా పోలీస్ శాఖకు, ప్రొద్దుటూరు పోలీస్ సబ్ డివిజన్ కు గర్వకారణంగా నిలిచారన్నారు. వీరి కృషి పట్టుదల మరియు క్రీడల ప్రతిభ ఇతర పోలీస్ సిబ్బంది స్ఫూర్తిదాయకం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి రమణయ్య, ఏ ఆర్ డి ఎస్ పి నాగేశ్వరరావు పాల్గొన్నారు

# కృష్ణా రావు చిరస్మరణీయుడు పురస్కార గ్రహీత నిమ్మరాజు



**విజయవాడ, ఆగస్టు 12. నంది పత్రిక:**రాజకీయ చరిత్ర లో ముందెన్నడూ లేని రీతిలో నభూతో నభవిష్యత్ అన్న చందంగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ విదేశాల్లో ఏడాది పాటు ఎంతో ఘనంగా శత జయంతోత్సవాలు జరిపించుకున్న కీ శే మండలి వెంకట కృష్ణా రావు చిరస్మరణీయుడంటూ సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ప్రస్తుతించారు.దివిసీమ గాంధీ గా ఉన్నతికెక్కిన కృష్ణారావు పేరిట తాను పాత్రికేయ పురస్కారాన్ని అందుకోవటం తన 45 ఏళ్ల జర్నలిజం చరిత్రలో ఎన్నటికీ మరువలేనిదన్నారు. 1980 నుంచి కూడా మండలి కుటుంబం తో తనకు సాన్నిహిత్యం ఉందన్నారు.భావితరాలకు ఆదర్శప్రాయుడైన మండలి కృష్ణారావు జీవిత చరిత్రను ప్రపంచవ్యాప్తంగా తెలుగు పాఠ్యాంశాలలో చేర్చేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు తెలుగు రచయితల సంఘం, ఇతర తెలుగు సంఘాలు కృషి చేయవలసిందిగా నిమ్మరాజు విజ్ఞప్తి చేశారు.తిమ్మసముద్రం గోరంట్ల వెంకన్న సంస్కృతి కళాశాల లో ఐదేళ్ళపాటు భాషా ప్రవీణ కోర్సు పూర్తి చేసి ఆపై జర్నలిస్టుగా కొనసాగుతూనే నాలుగేళ్లపాటు జిల్లా పరిషత్.....ఇతర విద్యా సంస్థల్లో తెలుగు పండితునిగా పని చేయటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా నిమ్మరాజు తెలిపారు.

## వైయస్సార్ జిల్లా, కడప నగర ప్రముఖులు..



**నంది ప్రతినిధి, ఆగస్టు 12, జిల్లా కడప.** అహ్మద్ మరియు స్టేట్ మహిళ సెక్రటరీ కృష్ణవేణి వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని ప్రజాసేవలో మీరు మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. శుభాకాంక్షలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు

నంది పత్రిక
గురువారం 13 - 08 -2026

# నంద్యాల టౌన్ 25వ వార్డులో వైభవంగా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్



### ప్రజల ముంగిటకే కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు పర్యటనలో భాగంగా హోటల్‌లో దోస వేసి ఆకట్టుకున్న మంత్రి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 12 ( నంది పత్రిక )** కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి అందుతున్నాయని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని 25 వ వార్డు, ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంత్రి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి వార్డులోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి, కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను స్థానికులకు పంపిణీ చేస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటన మధ్యలో మంత్రి ఫరూక్ స్థానిక హోటల్‌ను సందర్శించి, అక్కడ సరదాగా దోస వేసి వార్డు ప్రజలను, కార్యకర్తలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. యువత భవిష్యత్తు, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, ఉపాధి, మరియు మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. నంద్యాలలో చంద్రన్న సంక్షేమ పాలనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని,



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వానికి నంద్యాల ప్రజలు పూర్తి మద్దతుగా నిలుస్తున్నారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వాకా శివశంకర్ యాదవ్, అజ్మీర్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, జెపి, గుద్దేటి వెంకటేశ్వర్లు, ప్రదీప్ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# కడప ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ఎస్. బి. అంజద్ భాషా...




**నంది ప్రతినిధి, ఆగస్టు 12, కడప జిల్లా.** ఎస్. బి అంజద్ భాషా వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు సదా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అంకిత భావంతో మీరు మరిన్ని సంవత్సరాలు ఆరోగ్య ఐశ్వర్య నాతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాం. కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, కడప జోనల్ ఇన్చార్జి రామ్మోహన్ రెడ్డి, రఘునాథరెడ్డి, బంగారు నాగయ్య, మాజీ కార్పొరేటర్ షఫీ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు





**కొత్తపల్లి – నంది పత్రిక :** మండల కేంద్రమైన కొత్తపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో శ్రీ చౌడేశ్వరి జయంతి ఉత్సవాల ఆషాడ అమావాస్య చివరి రోజులో భాగంగా అమ్మవారికి అభిషేక పూజ కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు గ్రామంలోనీ మహిళలు పిల్లలు పెద్దలు అందరు కలిసి శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 01గంటకు సమయానికి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తొగట వీర సేవా సంఘం వాళ్ళ గ్రామ ప్రజలు గ్రామ మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో '102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' మరియు 'ఎయిడ్స్ సురక్ష చైతన్య యాత్ర' రథాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి






### గర్భిణులు, బాలింతలు, పసిపిల్లల భద్రతకు '102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలు లభ్యత హెచ్.ఐ.వి/ఎయిడ్స్ నివారణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 12 ( నంది పత్రిక )** నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్) ప్రాంగణంలో బుధవారం నూతన 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ వాహనాలను, అలాగే ఎయిడ్స్ సురక్ష చైతన్య యాత్ర ప్రచార రథాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథులుగా హాజరై పచ్చజెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు, పౌరుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రసవానంతరం బాలింతలను, పసిపిల్లలను సురక్షితంగా, ఉచితంగా ఇళ్లకు చేర్చేందుకు '102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు . అలాగే ఎయిడ్స్ వంటి వ్యాధులపై సమాజంలో సరైన అవగాహన ఉండడం ఎంతో అవసరమని, 'ఎయిడ్స్ సురక్ష చైతన్య యాత్ర' రథం జిల్లాలోని అన్ని ప్రాంతాలకూ వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తుందని అన్నారు .నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మాతా శిశు మరణాల రేటును సున్నాకి తీసుకురావడమే లక్ష్యంగా వైద్య శాఖ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని, ప్రారంభించిన వాహనాలు గ్రామీణ , పట్టణ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా మారతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ వెంకటరమణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రతినిధులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సీనియర్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దేశభక్తితో మెలగాలి

### - తాహసిల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ



**కొత్తపల్లి – నంది పత్రిక. :** ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని తహసిల్దార్ ఉమారాణి, ఎంపీడీవో దాసరి మేరీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్ద గుమ్మడాపురం గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో భాగంగా మండల విద్యాధికారి – 1 నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని, ప్రతి ఒక్కరూ దేశభక్తితో ఉండాలని సందేశాన్ని అందరితో ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తి అంటే అందర్నీ సమానంగా చూడడమే అన్నారు. మనందరికీ త్రివర్ణ పతాకం చిహ్నంగా ఉంచుకునేందుకు జాతీయ జెండాను ప్రతి ఇంటిపై పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో గోకవరం క్లస్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఎం ఆర్ సి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేసీ కెనాల్ ,బ్రహ్మం సాగర్, కుందునదికి నీటిని వెంటనే విడుదల చేయాలి..

### "జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షులు సంబటూరు ప్రసాద్ రెడ్డి"




శ్రీశైలం ప్రాజెక్టు ఎగువ రాష్ట్రాల్లో ఆలస్యంగా వర్షాలు కురిసినప్పటికీ ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు 879 అడుగుల నీటి నిల్వ ఉన్నది ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 885 అడుగులు 60 వేల క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లో ఉన్నది గతంలో 875 అడుగుల నీటిమట్టం ఉన్నప్పుడు కె.సి.కెనాల్ కు తెలుగుగంగకు నీరు వదలడం జరిగింది పవర్ జనరేషన్ పేరుతో పక్క రాష్ట్రాలు రోజుకు 60 వేల క్యూసేకులు నీరు తోడేస్తున్నారు. మరోపక్క యదేచ్ఛగా తెలంగాణ ఎత్తిపోతల పథకం తో నీటిని తోడేస్తున్నారురబిలో ఇస్తాం వర్షాలు పడితే ఇస్తాం అంటున్నారు మీరు ఇచ్చే కాలానికి 854 అడుగుల నీరు చేరితే రాయలసీమతో పాటు వైఎస్ఆర్ జిల్లా ఎడారి అవుతుంది. ఈనెల ఆఖరుకు నీళ్లు వదులుతామని ప్రకటన చేయండి ఆరు తొడలు పంటలు జొన్న మినుము ,మొక్కజొన్న మొదలగు పంటలు వర్షాలు పడితే రైతులు సాగు చేసుకుంటారు లేని పక్షంలో కుందుపరివాక ప్రాంతంలో తాగునీటి స్కీములు పశువులకు త్రాగునీటి కోసమని కుందునదికి రాఖజు ఛానల్ (నిప్పుల వాగు) ద్వారా నీటిని విడుదల 130 సంవత్సరాలు చరిత్ర కలిగిన కి.సి.కెనాల్ కు గతంలో తుంగభద్ర నుంచి పది టీఎంసీలు నీటి కేటాయింపు ఉన్నది దానికి డాక్టర్ వైయస్సార్ సీఎం అయిన తర్వాత తుంగభద్ర నీటిని ఎచీూా కు మళ్లించి శ్రీశైలం నుండి పది టీఎంసీలు కేసి కెనాల్ కు కేటాయించారు కాబట్టి కచ్చితంగా నీటిని విడుదలచేయాలి కె.సి కెనాల్ ఆయకట్టు నంద్యాల వైయస్సార్ జిల్లాల ఆయకట్టు ప్రజాప్రతినిధులు అందరూ ప్రభుత్వంలో ఉన్నారు రైతులను దృష్టిలో పెట్టుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, ఎంపీపీ సురేష్ యాదవ్, జఖ దీన్నే కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల కళారాధన నటుడు ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్ నటించిన "పళ్ళ బురుసు" సినిమా



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 12 ( నంది పత్రిక )** నంద్యాల వాసి, కళారాధన సాంస్కృతిక సంస్థ నిర్వాహక కార్యదర్శి, ప్రముఖ రంగస్థల, టీవీ, సినీ నటులు, నంది,కళా రత్న,కందుకూరి రంగస్థల రాష్ట్ర స్థాయి పురస్కార గ్రహీత ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్ ముఖ్యమైన పాత్రలో అన్నపూర్ణ స్టూడియోస్ తరపున అక్కినేని నాగార్జున నిర్మించిన "పళ్ళ బురుసు" సినిమా ఆగస్టు 14న థియేటర్లలో విడుదలవుతున్నది. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రలలో నటించిన ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలో ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్ నటించారు. నాలుగు దశాబ్దాలుగా రంగస్థల నటుడు గా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ప్రసాద్ రెండు సంవత్సరాలుగా టీవీ సీరియల్లలో, సినిమాలలో నటించడం ప్రారంభించారు. తెలంగాణ ప్రాంత గ్రామీణ వాతావరణం లో, కుటుంబ అనుబంధాల నేపథ్యంలో, హాస్యం, భావోద్వేగాలు కలిపి రూపొందించిన ఈ చిత్రం విజయవంతం కావాలని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు డాక్టర్ రవి కృష్ణ ఆకాంక్షిస్తూ, నంద్యాల వాసి నటించిన ఈ సినిమాను నంద్యాల ప్రజలు, కళాకారులు చూసి ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్ ను అభినందించాలని కోరారు. నంద్యాలలో ఈ సినిమా గురువారం నుండి నిధి సినిమా థియేటర్లో మార్నింగ్ షో, మెట్నీ షో లు గా ప్రదర్శిస్తారని తెలిపారు.

# టీడీపీ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దయనీయం. బిబిమాజీ మంత్రి బుగ్గన.



**బేతంచెర్ల ఆగస్టు 12 ( నంది పత్రిక ).** –టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. బుధవారం బేతంచెర్ల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును, అభివృద్ధి పనులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, నాయకులతో చర్చించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందడం లేదని, వర్షాభావం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,మాజీ మంత్రి బుగ్గన పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చి, అనంతరం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఇప్పటికైనా ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, లేక పోతే ప్రజల తరపున ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసీపీ మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్లు, బీరవోలు నాగేశ్వర రెడ్డి, సిహెచ్ లక్ష్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ ఇబ్రహీం, వైసిపి నాయకులు మనుమోహన్ రెడ్డి, రుద్రవరం నారాయణ, బుగ్గన కుమార్ రెడ్డి, మర్రికుంట మురళీధర్ రెడ్డి, బుగ్గన మధుసూదన్ రెడ్డి,పిక్కిలి మనోహర్ నాయుడు, గూని నాగేశ్వరరావు, అడపాల తిరుమలేష్, అల్తాఫ్ హుస్సేన్, సలీం, వలి భాష, సిరి గారి శ్రీనివాసులు,హేమనాథ్ రెడ్డి, సుధాకరప్ప వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకు శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల విద్యార్థుల ఎంపిక జిల్లా స్థాయి పోటీలలో ఘన విజయం



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 12 ( నంది పత్రిక )** క్రాంతి నగర్‌లోని శ్రీ శాంతినికేతన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ నంద్యాల, క్రీడాభారతి నంద్యాల జిల్లా సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఈ పోటీలలో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

**విజేతలైన విద్యార్థుల వివరాలు:**

**శాంతినికేతన్ సీబీఎస్ఈ స్కూల్:**

టి. సంతోష్ అండర్–18 విభాగంలో మొదటి స్థానం 9వ తరగతి

కె. విష్ణు వర్ధన్ అండర్–14 విభాగంలో రెండవ స్థానం 8వ తరగతి

జె. అభిరామ్ రెడ్డి విభాగంలో రెండవ స్థానం 7వ తరగతి (ఎలీట్)

శ్రీ శాంతినికేతన్ స్కూల్ (స్టేట్ బోర్డ్):

జె. హర్ష వర్ధన్ అండర్–14 విభాగంలో మూడవ స్థానం 8వ తరగతి ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ సుధాకర్ సర్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నలుగురు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విద్యార్థులను ఈ స్థాయికి తీర్చిదిద్దిన యోగా మాస్టర్ మరియు పీఈటీ ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, శారీరక దృఢత్వానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విజేతలకు తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# కడప జిల్లా వైయస్సార్ సిపి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో....




**నంది ప్రతినిధి, ఆగస్టు 12, కడప జిల్లా.** .జిల్లా విద్యార్థి విభాగం వికృతి స్థాయి సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ పాక సురేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్, మరియు జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు పసుపులేటి సాయి దత్త పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు మరియు జిల్లా విద్యార్థి విభాగం నాయకులు మరియు నియోజకవర్గ అధ్యక్షులు మరియు మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పాల్గొన్నారు రాబోయే కార్యచరణ పై పెద్ద వివరించడం జరిగింది.

# అమెరికాలో బాదం తోటల్లో పరిటాల సునీత..



# బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన కోట్ల రాఘవేంద్ర రెడ్డి

### తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే పెద్దన మృతి పట్ల సంతాపం

### మాజీ సర్పంచ్ తోప్పెల చెన్నయ్య కుటుంబానికి పరామర్శ



**నందిపత్రిక –ప్యాపిలి** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల కుటుంబాల్లో వెల్లువెత్తిన విషాదంలో వారి కుటుంబ సభ్యులకు పార్టీ యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి అండగా నిలిచారు. బుధవారం ఆయన పలు బాధిత కుటుంబాలను పరామర్శించి, నివాళు లర్పించారు. ప్యాపిలి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే పెద్దన్న మరణించారనే వార్త పట్ల కోట్ల రాఘవేంద్ర రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే పెద్దన నివాసానికి చేరుకుని, ఆయన మృతదేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి భగవంతుడు ధైర్యం కలగజేయాలని, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

**మాజీ సర్పంచ్ తోప్పెల చెన్నయ్య కుటుంబానికి పరామర్శ:** అలాగే, ఇటీవల పరమపదించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ తోప్పెల శ్రీనివాసులు తండ్రి, మాజీ సర్పంచ్ తోప్పెల చెన్నయ్య నివాసానికి కోట్ల రాఘవేంద్ర రెడ్డి వెళ్లారు. ఇటీవల జరిగిన అంత్యక్రియలకు అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోవడంతో, నేరుగా వారి ఇంటికి వెళ్లి శ్రీనివాసులు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెన్నయ్య గారి మృతికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో రాజా నారాయణమూర్తి, ఖాజాపీర్, కమతం భాస్కర్ రెడ్డి, రమేష్ గౌడ్, రాంమోహన్ యాదవ్, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

# ఖాతాదారులు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సింగల్ విండో చైర్మన్ ఎ. షహబుద్దిన్



**ఆత్మకూరు ఆగస్టు 12 (నంది పత్రిక):**బ్యాంకు ఖాతాదారులు, రైతులు సైబర్ నేరగాళ్ల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు సింగల్ విండో చైర్మన్ ఎ. షహబుద్దిన్ పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) కార్యాలయంలో నాబార్డ్ సౌజన్యంతో, ఎఫ్ఐఎఫ్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ షహబుద్దిన్ మాట్లాడుతూ... ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు. ఏదైనా అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే సంబంధిత బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని రైతులకు, ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈఓ శివకుమార్, కేడీసీసీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సాయి, ఎన్జీవో ప్రతినిధులు విజయ్, సంతోష్, ఎఫ్ఎల్‌సీ ప్రతినిధి మణికంఠ, సొసైటీ సిబ్బంది రియాజ్, సురేంద్రలతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో జాతర లా చౌడేశ్వరి జన్మదినం







**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 12:** బండి ఆత్మకూరులో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జన్మదినం జాతరను తలిపింపజేసే విధంగా నిర్వహించారు. నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రాజం రెడ్డి సుజాతమ్మ ఆధ్వర్యంలో ఆమె కూతురు మాధవి, కుటుంబీకులు, తొగట వీర క్షత్రియ సంఘం వారి నిర్వహణలో అమ్మవారి జన్మదిన వేడుకలను నిర్వహించారు. బుధవారం ఉదయమే ఆలయ పూజారి వెంకట చౌడయ్య అమ్మవారిని అందంగా అలంకరించారు. సుజాతమ్మ కూతురు మాధవి గత ఏడాది పది లక్షల రూపాయలతో తయారుచేసిన వెండి తొడుగును అమ్మవారికి అలంకరించి పూలదండలతో ముస్తాబు చేశారు. ఉదయం 10 గంటల నుండి గ్రామంలోని కొత్తకోట కాలనీ నుండి అమ్మవారిని ప్రత్యేక పల్లకిలో ఊరేగించారు. కోలాటాల సందళ్ల మధ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాసవి వనిత క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ అడ్మిన్ గుండా సునీత, వాసవి క్లబ్ మండల ప్రెసిడెంట్ గుండా లక్ష్మీదేవి కార్యదర్శి భార్గవి, ఇలా ఒకరని ఏమిటి, కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా ఉల్లాసంగా కోలాటం కార్యక్రమంలో పాల్గొన్న సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి కీర్తనలను స్తుతిస్తూ, ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి చీర,సారేలతో పాటు నైవేద్యాలను సమర్పించారు. టెంకాయలను సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. గ్రామ రక్షణ,వర్షాలు సమృద్ధిగా కురియాలని,పంటలు బాగా పండాలని కుటుంబాలు శాంతియుతంగా జీవించాలని మహిళలు అమ్మవారిని ప్రార్థించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొగట వీర క్షత్రియ సంఘం యువకులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు అయితా శేఖర్ అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. చౌడమ్మ తల్లి అంటే ఊరికి కాపలా దేవత అనే నమ్మకం ప్రజలలో ఉంది. చౌడేశ్వరి శక్తి స్వరూపిణి అయినా, ఆమెను ఊరి కూతురుగా భక్తులు భావిస్తారు. గ్రామదేవత కాబట్టి ఆడపిల్లగా భావించడంతోపాటు ఊరికి కాపలాగా తల్లిలా అక్కలా, ఊరిని కాపాడుతూ ఉంటుందని కూడా భక్తులు నమ్ముతారు. భక్తుల కోర్కెలను నెరవేర్చే తల్లి చౌడేశ్వరి అని నమ్ముతూ ప్రతి ఏటా అమ్మవారి జన్మదిన వేడుకలను బండి ఆత్మకూరులో నిర్వహిస్తూ ఉండటం సర్వ సాధారణంగా జరుగుతూ ఉంది. గ్రామంలో జరిగిన చౌడేశ్వరి అమ్మవారి జన్మదినం వేడుకలను భక్తులు తిలకించి పునీతులయ్యారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం





### : రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

### నంద్యాల ఆర్.కే. ఫంక్షన్ హాల్‌లో ఘనంగా 'స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన'

### ముఖ్య అతిథిగా పాల్గొని ప్రదర్శనను తిలకించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో ఆగష్టు 12 ( నంది పత్రిక )** దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఆగస్టు 11, 12 తేదీలలో నంద్యాల పట్టణంలోని ఆర్.కే. ఫంక్షన్ హాల్ నందు నంద్యాల ముస్లిం జేఏసీ, ఎం.బి.టి ఫౌండేషన్, ఆల్ మేవా ఏపీ (నంద్యాల జిల్లా) సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహ్మద్ సేకరించిన స్వాతంత్ర్య సమరయోధుల అరుదైన చిత్రపటాల ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్ , ప్రదర్శనలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం "మీర్జా షంషీర్ బేగ్ సభా ప్రాంగణం" నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అబుల్ కలాం ఆజాద్, జవాహర్‌లాల్ నెహ్రూ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి ప్రముఖ నాయకులతో పాటు, బ్రిటీష్ వారికి ఎదురు తిరిగి పోరాడిన మన నంద్యాల జిల్లా మట్టి బిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి , అలాగే నంద్యాల జిల్లా ముద్దుబిడ్డలు మిర్జా షంషీర్ బేగ్, నివర్తి వెంకట సుబ్బయ్య, ఖాదర్‌బాద్ నర్సింగరావు ల త్యాగాలను మంత్రి ఫరూక్ స్మరించుకున్నారు. నంద్యాల జిల్లాకు చెందిన మహనీయుల పోరాట పటిమను, వారి హిస్టరీని నేటి యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. చరిత్రలో మరుగునపడిపోతున్న సమరయోధుల చరిత్రను పరిశోధించి సేకరించి, చిత్రపటాల రూపంలో ప్రజలకు అందిస్తున్న ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహ్మద్ గారి కృషిని మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్ ప్రత్యేకంగా అభినందించారు. యువతలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు ఇటువంటి చారిత్రాత్మక ప్రదర్శనలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, నగర ప్రముఖులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొని ప్రదర్శనను తిలకించారు.

# శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవిని దర్శించుకున్న మాజీ మంత్రి బుగ్గన.



**బేతంచెర్ల ఆగస్టు 12 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణ శివారులో కొలుముల పల్లెకు వెళ్లే రహదారి ప్రక్కననే కొలువై ఉన్న,శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ చౌడేశ్వరీ ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు, రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకొని, అమ్మ వారికి ప్రత్యేక పూజలునిర్వహించారు.ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి,బుగ్గనను ఆశీర్వదించారు. మరియు ఆలయ కమిటీ సభ్యులు మాజీ మంత్రి బుగ్గనను శాలువలతో సత్కరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి సారేబి చీర సమర్పించారు.మాజీ మంత్రి బుగ్గన వెంట బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు గౌరు హుస్సేన్ రెడ్డి, మల్లు సుబ్బారెడ్డి,శంకరయ్య,దిబ్బల సుబ్బారెడ్డి,మలిపెద్ది రఘురాం రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్,మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్లు బీరవోలు నాగేశ్వర రెడ్డి, సిహెచ్ లక్ష్మిరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు,జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి,టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, వార్డు కౌన్సిలర్ ఇబ్రహీం, వైసిపి నాయకులు బుగ్గన కుమార్ రెడ్డి, పిక్కిలి మనోహర్ నాయుడు,గూని నాగేశ్వరరావు,అడపాల తిరుమలేష్, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కోవెలకుంట్లలో మరో చోరీ

### 20 తులాల బంగారునగలు నాలుగు లక్షల నగదు ను దోచుకెళ్లిన దొంగలు - కోవెలకుంట్లలో ఆగని చోరీలు

### పోలీసుల నిర్లిప్త పై పలువురి ఆందోళన



**కోవెలకుంట్ల ఆగస్టు 12 నంది పత్రిక** కోవెలకుంట్ల పట్టణములోని బసిరెడ్డి బావి వీధిలోని గాజుల లక్ష్మీనారాయణ అనే వ్యక్తి ఇంటిలో భారీ చోరీ జరిగింది. లక్ష్మీనారాయణ కుటుంబం 8వ తారీఖున ఇంటికి తాళం వేసి తిరుపతి వెళ్లారు అక్కడ దర్శనం అనంతరం గత రాత్రి తిరిగి ఇంటికి వచ్చి చూచేసరికి ఇంటికి వేసిన తాళం తీసి ఉండడం తో అనుమానం వచ్చిన లక్ష్మీనారాయణ ఇంటిలోని నగలు డబ్బులు దాచే చోటుకు వెళ్లి వెతకగా తాళం పగలగొట్టి ఉండడంతో నగదు బంగారు కనిపించలేదు. దీంతో వెంటనే పోలీస్ స్టేషన్కు వెళ్లి ఇంట్లో జరిగిన దోపిడీపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ దోపిడీలో 20 తులాల బంగారు నగలు నాలుగు లక్షల రూపాయల నగదు దొంగలు ఎత్తుకెళ్లినట్టు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ హేమంత్ నాయక్ తెలిపారు.

**దోపిడీదారులకు అడ్డాగా కోవెలకుంట్ల** కోవెలకుంట్ల పట్టణం దొంగలకు అడ్డాగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాలు ఇళ్లలో చోరీలు జరిగడంతో బాధితులు కోలుకోలేదు. ఈ పరిస్థితుల్లో బుధవారం బసిరెడ్డి భావి వీధిలో మరో చోరీ జరిగినట్లు బయటపడడంతో కోవెలకుంట్ల వాసులు భయాందోళన చెందుతున్నారు. ఇలా పట్టణంలో వరుస చోరీలు జరుగుతున్నప్పటికీ పోలీసులు ఇంతవరకు నిందితులను పట్టుకోలేకపోవడంతో కోవెలకుంట్ల లో పోలిసుల పహారా పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పలువురు వాపోతున్నారు.

# మాజీ సర్పంచ్ వైసిపి నాయకుడును పరామర్శించిన మాజీ మంత్రి బుగ్గన.



**బేతంచెర్ల ఆగస్టు 12 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండల పరిధిలోని గౌరుమానుకొండ గ్రామ మాజీ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు అనారోగ్యంతో కొన్నాళ్ళు కర్నూలు ఆసుపత్రి లో చికిత్స చేయించుకుని గౌరుమానుకొండ గ్రామానికి వచ్చారు. ఈసమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి బుధవారం నాడు గౌరుమానుకొండ గ్రామంలోని కోడె వెంకటేశ్వర్లు ఇంటి దగ్గరికి వెళ్ళి, వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని పరా మర్శించారు.అధైర్య పడవద్దని, మేమందరమూ ఉన్నామని అన్నారు. ఆరోగ్య గురించిపలు సూచనలు చేశారు.మాజీ మంత్రి బుగ్గన వెంట బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మండల వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్లు, బీరవోలు నాగేశ్వర రెడ్డి, సిహెచ్. లక్ష్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైసిపి నాయకులు బుగ్గన కుమార్ రెడ్డి, పిక్కిలి మనోహర్ నాయుడు, గూని నాగేశ్వరరావు, అడపాల తిరుమలేష్ అలాగే ముందుగా గౌరుమానుకొండ గ్రామ నాయకులు బాబు,హరి, గాజుల శ్రీనివాసులు,గాజుల సంజన,ఎంపీటీసీ రామనాథం, సుంకన్న,మేకల గోవిందు, వార కొప్పుల సంజీవ, స్వాములు, తిమ్మయ్య మాజీ మంత్రి బుగ్గనకు, మరియు జిల్లా చైర్మన్ పాపిరెడ్డికి బేతంచెర్ల మండల నాయకులకు శాలువాలు వేసి గజమాలలతో సత్కరించారు.గ్రామ ప్రజలు బుగ్గనను కలుసు కున్నారు. సంతోషం వ్యక్తం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు.

# ఇంటింటికి తెలుగుదేశం - ప్రజలతో మమేకం



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 12. (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలనీ 16 వార్డులో డోర్ టు డోర్ కార్యక్రమం భూత్ ఇంచార్జి లయన్ ఇమ్మడి వెంకటరామకృష్ణుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మడి వెంకట రామకృష్ణుడు మాట్లాడుతూ 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ నారా లోకేష్ వారు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి, 156 బూత్ లో వార్డు ప్రజలను కలిసి వివరించారు. ఈ కార్యక్రమం లో మజ్జారి వెంకట చెన్నకేశవ, రామసుబ్బయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై విచారణ

### - తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరి



**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామ పంచాయతీ లోని మజారా గ్రామమైన సింగరాజు పల్లె గ్రామంలో బుధవారం తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరితో కలసి విచారణ చేపట్టారు. గ్రామంలో మొత్తం 960 మంది ఓటర్లు ఉన్నారు కాగా ఇందులో సుమారుగా 450 మందికి వివిధ కారణాల చేత ఓటరు జాబితా సవరణ (సర్) ద్వారా ఓట్లను నిరాకరించినట్లు అధికారులు నోటీసులు జారి చేశారు. దీంతో ఓటర్లు వారి ఓటు హక్కు పోతుందేమో అన్న భయందోళనకు గురిఅయ్యారు. వారి యొక్క అనుమానులను నివృత్తి చేసేందుకు అధికారులు గ్రామాన్ని సందర్శించి సర్ ప్రక్రియలో గ్రామస్తులకు ఇచ్చిన ధరఖాస్తులను పరిశీలించి ఎవరెవరు ఏఏ పత్రాలు ఇస్తే ఓటు హక్కు పునరుద్ధరించ బడుతుందో తెలియజేశారు. ఈనెల 30 తేదిలోపు ఓటు హక్కుకు సంబందించిన ధ్రువపత్రాలు సమర్పించి సవరణ చేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. వారి వెంట డీప్యూటీ ఎంపీడీఓ కె.పీ.ఆర్ శర్మ, తదితరులు ఉన్నారు.

# సుఖ వ్యాధులపై అవగాహన కార్యక్రమం..

**చాగలమర్రి ఆగస్టు 12 నంది పత్రిక** హెచ్ఐవి, ఎయిడ్స్ సుఖ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సి ఎల్ డబ్ల్యూ శాంత కుమారి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బుధవారం పెద్ద బోధనం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీ సాక్స్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దిశ ఎల్ఈడి ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, వైద్యాధికారుల సహకారంతో సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కలిగి ఉండడం వలన హెచ్ఐవి కి గురికాకుండా చూసుకోవచ్చని ఆమె సూచించారు. చికిత్స కన్నా నివారణ మంచిదన్నారు. సురక్షితం కానీ లైంగిక సంబంధాలు, హెచ్ఐవి ఉన్న గర్భిణీ స్త్రీ కి పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి తో కలుషితమైన సూదులు చిరంజీలు , పరీక్షింపబడని రక్తం ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహిస్తారన్నారు. వారి పేర్లు కూడా గోప్యంగా ఉంటాయన్నారు. నిర్ధారణ అయితే ఏఆర్టి, కేంద్రాల ద్వారా ఉచితంగా మందులు అందుబాటులో ఉంటాయన్నారు. చెవితో ఉన్న వారిని వివక్షతో చూడకూడదని ఆమె తెలిపారు. ఎయిడ్స్ చట్టం 2017 ప్రకారము శిక్షారమైన నేరమని తెలియజేశారు. ఎటువంటి సందేహాలు ఉన్న 1097 ఫోన్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. యువత మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు, గ్రామ ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు సాగునీరు ఇవ్వాలి

**- మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి**
**- సిపిఐ మండల కార్యవర్గ కేత్ం వెంకట్ శివుడు యాదవ్**



**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలోని సంగమేశ్వరం దగ్గర కృష్ణ నీటి జలాలను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు సాగునీరు ఇవ్వాలని, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఐ మండల కార్యదర్శి కేత వేంకట శివుడు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం గడపగడపకు సిపిఐ పాదయాత్రలో భాగంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గ్రామాల్లో ఉన్న చెరువులకు నీరు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి అన్ని గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని,ఇల్లు లేని నిరుపేదలకు స్థలాలు, అర్హులైన పెద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్నారు మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని,పరిశుద్యం డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు బీసీ,ఎస్సీ, మైనార్టీలు అన్ని మతాల వారికి గ్రామాలలో స్మశాన వాటికను ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి ముత్తుజాబి పీకే ఎన్ యు కార్యదర్శి శివ నారాయణ, రాణమ్మ మండల నాయకులు, బి సురేష్,కేత్ం. శ్రీనివాసులు, వెంకట్ లింగము, అంజి,లక్ష్మి, శిరీష, మూలాభి, ఐసామి, లక్ష్మీదేవి పుల్లయ్య,ఏసేపు,తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర సదస్సుకు కదలి రావాలని కరపత్రాలు పంపిణీ.



**బేతంచెర్ల ఆగస్టు 12( నందిపత్రిక ).** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, సోలార్ కంపెనీల అనుకూల విధానాలపై, రైతులతో అవగాహన కల్పించేందుకు గాను,14/8/2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు గుత్తి పట్టణం లోని, పెద్ద శాదీ ఖానా ఫంక్షన్ హాలులో, సోలార్ రైతుల రాష్ట్ర సదస్సు జరుగు తుందని, రైతు సంఘం బేతంచెర్ల మండల గౌరాధ్యక్షులు నీలి వెంకట కృష్ణా రెడ్డి,సిఐటీయు మండల కార్యదర్శి ఎస్. రహంతుల్లా బుధవారం బేతంచెర్ల మండలం ఆర్ఎస్.రంగాపురం గ్రామంలో రైతులకు తెలియజేస్తు,కరపత్రాలు పంపిణీ చేశారు. రైతులు వెంకట సుబ్బయ్య, బంకు కృష్ణా రెడ్డి,మధు,పి.నారాయణ రెడ్డి రాంబాబు,భాస్కర్ రెడ్డి, వై. మద్దిలేటీ స్వామి, మద్దయ్య, సుబ్బయ్య, పక్కీర, గాయన్న,జె.మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పాతిన విద్యుత్ స్తంభాలను తొలగించండి.

**విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన బాధిత రైతు.**



**శిరివెళ్ల (నంది పత్రిక):-** సిరివెళ్ల మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో తెలుగు గంగ కాలువపై అక్రమంగా పాతిన విద్యుత్ స్తంభాలను తొలగించాలంటూ బాధిత రైతు వెంకటసుబ్బయ్య విద్యుత్ శాఖ అధికారులకు బుధవారం ఫిర్యాదు చేశారు.శిరివెళ్ల మండలం గుండంపాడు గ్రామంలో తెలుగుగంగ కాలువ ప్రక్కన తనకు తన బంధువులకు సుమారు 10 ఎకరాలకు పైగా సాగుభూమి ఉన్నదని ఆ పొలంలోకి వెళ్లకుండా పక్క రైతు విద్యుత్ అధికారులకు తెలియజేయకుండా విద్యుత్ స్తంభాలను కాలువ నడిగట్టు పై పాతినట్లు ఫోటోలతో సహా ఫిర్యాదు చేశాడు. కాలువ నడికట్టుపై పాతడం వల్ల పొలానికి ట్రాక్టర్లు కోత మిషన్లు వెళ్లడానికి వీలు లేదని అనధికారికంగా బిగించుకున్న విద్యుత్ స్తంభాలను విద్యుత్ తీగల వల్ల ఎవరైనా మృతి చెందితే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. విద్యుత్ శాఖకు సంబంధించిన కాంట్రాక్టర్, లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్ సిబ్బంది సమక్షంలో విద్యుత్ లైన్ అధికారికంగా కొటేషన్ వేసి ఇవ్వాల్సి ఉన్నదని, రైతులను ఇబ్బందులకు గురి చేసే విధంగా విద్యుత్ స్తంభాలను పాతడం చట్టరీత్యా నేరమని చెప్పారు. అక్రమంగా అన్యాయంగా విద్యుత్ స్తంభాలను పాతిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యుత్ శాఖకు సంబంధించిన లైన్మెన్ పై కాంట్రాక్టర్ పై మరియు విద్యుత్ స్తంభాలు పాతెందుకు హోలు వేసిన వాగర్ ట్రాక్టర్ ను సిజ్ చేసి రాకపోకలకు అడ్డంగా ఆటంకంగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించి తగిన న్యాయం చేయాలని అర్జీ ద్వారా కోరారు.

## మర్రిపాడు నూర్ భాషా సంఘం కమిటీ విస్తరణలో పలువురి ఎంపిక





**మర్రిపాడు ఆగస్టు 12నంది పత్రిక :** నూర్ భాషా (దూదేకుల) సమాజాన్ని మరింత బలోపేతం చేసి, హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగేందుకు మర్రిపాడు మండల నూర్ భాషా సంఘం కమిటీ విస్తరణ చేపట్టినట్లు మండల అధ్యక్షుడు ఎస్.కే. మహబూబ్ బాషా, మండల కన్వీనర్ ఎస్.కే. నాయబ్ రసూల్ తెలిపారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.కే. మస్తాన్ (కంద్రిక), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్.కే. హుస్సేన్ భాషా (డీసీ పల్లి), ఎండుకట్ల మస్తాన్ (మర్రిపాడు మిక్చర్ కాలనీ), కార్యవర్గ సభ్యుడిగా షేక్ అమానుల్లా (మర్రిపాడు) ఎంపికయ్యారు. మహిళా ప్రధాన కార్యదర్శిగా షేక్ వన్నూరు బి (పల్లవోలు), మహిళా కార్యవర్గ సభ్యురాళ్లుగా షేక్ హసీనా (డీసీ పల్లి), వి. కాజమ్మ (మర్రిపాడు కాలనీ), ఎస్.కే. కైరునిసా (బీసీ కాలనీ, మర్రిపాడు), ఆర్. జైరాబి (బీసీ కాలనీ, మర్రిపాడు), టి. జైనమ్మ (మర్రిపాడు), షేక్ హుస్సేన్ బి, ఎన్. దొరసానమ్మ, ఎండుకట్ల మస్తాన్ బిలను ఎన్నుకున్నారు. మహిళా మండల అధ్యక్షురాలు, మహిళా మండల ఉపాధ్యక్షురాలు పదవులు ఇంకా ఖాళీగా ఉన్నాయని, అలాగే మండల సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శులు తదితర పదవులకు ఆసక్తి ఉన్న నూర్ భాషా సోదరులు, సోదరీమణులు ముందుకు రావాలని కోరారు. చిలకపాడు గ్రామానికి చెందిన వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థి పేరును త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు. 16-08-2026 ఆదివారం నూతనంగా ఎంపికైన ప్రతినిధులందరినీ ప్రత్యేకంగా ఆహ్వానించి వేదికపై ఘనంగా సన్మానించడంతో పాటు వారి ఐడీ కార్డులను అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నూర్ భాషా సంఘం సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. "పదవుల కోసం కాదు.. సమాజ హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదాం" అనే లక్ష్యంతో మండలంలోని ప్రతి గ్రామంలో సంఘాన్ని బలోపేతం చేసి, నూర్ భాషా సమాజ సమస్యలను ప్రభుల

## బేతంచెర్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**జెండావిష్కరణ చేసిన ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భార్గవ్, బిపాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ చక్రవర్తి.**



**బేతంచెర్ల ఆగస్టు 12( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఉదయ్ అధ్యక్షతన ఎఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం శేషారెడ్డి హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భార్గవ్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ చక్రవర్తి హాజరై ఉమ్మడిగా ఏఐఎస్ఎఫ్ జండా ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం గా ఆవిర్భవించిందని నాటి నుంచి నేటి వరకు విరోచిత పోరాటాలు నిర్వహించి అనేకమంది విద్యార్థి నాయకులను బలిదానాలు చేసిందని, ప్రస్తుతం దేశంలో నూతన విద్యా విధానం పేరుతో విద్యను పూర్తిగా కాషాయికరణగా మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పడిందని, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలని డిమాండ్ చేశారు, జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని తక్షణమే ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, తక్షణమే జీవో నెంబర్ 77కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల పైన పోరుబాటు సాగించాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు బడ్జెట్లో 50% నిధులు కల్పించకుండా పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని అన్నారు.జిల్లా కోశాధికారి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 91వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు, అనంతరం 91వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దస్తగిరి తిరుమలేష్ ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శ్రీకర్, మధు, గౌరి ఉదయ్,భాస్కర్ దేవరాజు, హమీద్ ,మహబూబ్, కిషోర్ ,సురేష్ , సుదర్శన్, ప్రసాద్, అస్లామ్ , బాలు, గోపి,ప్రవీణ్,మధుతేజ మరియు అధిక సంఖ్యలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## టిడిపిని వీడి 20 మంది వైసీపీలో చేరిక..

**వైసిపి కండువా కప్పి ఆహ్వానిస్తున్న - మాజీ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రారెడ్డి**



**చాగలమర్రి ఆగస్టు 12 నంది పత్రిక** మండల పరిధిలోని గొడిగినూరు గ్రామంలో టిడిపికి చెందిన ప్రముఖ నాయకులు పోలికల లింగారెడ్డి, రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, చిన్న రామిరెడ్డి, ఆకుల నరసింహారెడ్డి, పో రెడ్డి నరసింహారెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి తో పాటు మరి కొంతమంది ఆళ్లగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి, గొడిగనూరు మాజీ సర్పంచ్, వైసిపి నాయకుడు పత్తి నారాయణ సమక్షంలో బుధవారం వైసిపి కండువా కప్పుకొని ఘనంగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఆళ్లగడ్డ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బ్రిజేంద్ర రెడ్డి నాయకత్వం తమను ఆకర్షించాయని మంచి సంకల్పంతో వైఎస్ఆర్సిపి లో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైసిపి అధికారంలో మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. వైసిపి రోజు రోజుకు మరింత బలపడుతోందన్నారు. గ్రామాల్లో శాంతియుతంగా అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వైసిపి వైపు అడుగులు వేస్తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవంతో పాటు బాధ్యతలు ఉంటాయని హామీలు ఇచ్చి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ కుమార్ రెడ్డి, గణేష్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రమణ, కొత్తపల్లి మురళి, ముత్యాలపాడు శేషు రమేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రముఖ వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గంగుల కుటుంబ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



### అభివృద్ధి వికేంద్ర కరణ, వెనుక బడిన రాయలసీమ కు లక్ష కోట్లు ఇవ్వాలి సిపిఐ కడప జిల్లా ప్రచార యాత్ర ముగింపుసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**బద్వేల్ ఆగస్టు 12నంది పత్రిక :** దేశ సమైక్యత, రాజ్యాంగ పరిరక్షణ, లౌకికవాదం, సమాఖ్య స్ఫూర్తి, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిపిఐ అద్వర్యం లో బదలా జారూరి హై – మార్పు అవసరం అనే నినాదంతో దేశవ్యాప్తంగా చేపట్టిన పాదయాత్ర, ప్రచార యాత్రల్లో సిపిఐ దేశవ్యాప్త పిలుపు మేరకు కడప జిల్లా వ్యాప్తంగా 6 నుండి 15 వరకు నిర్వహిస్తున్న ప్రచార యాత్ర బద్వేలు లో సిపిఐ కార్యాలయం నుండి డప్పు వాయిద్యాల మధ్య కేంద్ర రాష్ట్ర ప్రభత్వ విధానాలకు వ్యాతరేఖంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ భారీ బహిరంగ సభ లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ, "సబ్ కా సాథ్ సబ్ కా వికాస్" పేరుతో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను విస్మరించి, దేశ సంపదను కొద్దిమంది పెద్ద కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అనుకూలంగా వినియోగిస్తోందని విమర్శించారు. నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల, రైతాంగ సంక్షోభం, విద్యావైద్య రంగాల సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నప్పటికీ వాటి పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ప్రజల మధ్య విభజన రాజకీయాలను ప్రోత్సహించడం ఆందోళనకరమని అన్నారు. దేశ యువతకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలుకాలేదని, నిరుద్యోగం చరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఖాళీ పోస్టులు ఉన్నప్పటికీ నియామకాలు చేపట్టకుండా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం యువత భవిష్యత్తును చీకటిలోకి నెడుతోందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, విద్యుత్ ఖర్చులు పెరగకుండా నియంత్రించడంలో విఫలమైందన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ ఇవ్వకపోవడం, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను వరుసగా ప్రైవేటీకరణ చేయడం వల్ల లక్షలాది ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నాయని, ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటు చేతుల్లోకి వెళ్లే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. బ్యాంకులు, బీమా, రైల్వే, విమానయాన, పోర్టులు, గనులు, విద్యుత్ వంటి వ్యూహాత్మక రంగాల్లో ప్రభుత్వ పాత్రను తగ్గించడం దేశ ఆర్థిక స్వావలంబనకు ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా కార్పొరేట్ విద్యను ప్రోత్సహించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోతోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు తగిన నిధులు, సిబ్బంది, మౌలిక వసతులు కల్పించకుండా ప్రైవేటు వైద్య వ్యవస్థపై ప్రజలను ఆధారపడేలా చేస్తున్నారని విమర్శించారు. మహిళల భద్రత, సాధికారత గురించి గొప్పలు చెప్పే ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడులు, బాలికలపై నేరాలను అరికట్టడంలో ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేకపోయాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రాజ్యాంగ హక్కులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, శ్రమజీవుల కష్టం ద్వారా సృష్టించబడిన సంపద కొద్దిమంది పెద్ద వ్యాపార వర్గాల చేతుల్లో కేంద్రీకృతమవుతోందనే విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. దేశ సంపద ఫలాలు అందరికీ సమానంగా అందేలా ప్రజా సంక్షేమ విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం ప్రాజెక్టు పూర్తి, కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు, రాయలసీమ అభివృద్ధి ప్యాకేజీ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం మరింత గట్టిగా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేశ సమైక్యత, ప్రజల జీవన హక్కులు, సామాజిక న్యాయం, ఉపాధి, విద్య, వైద్యం, రైతాంగ పరిరక్షణ, కార్మిక హక్కుల సాధన కోసం ఆగస్టు 6 నుండి 15 వరకు జరిగే ప్రచార పాదయాత్రల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, అలాగే సెప్టెంబర్ 1న జరిగే "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజల స్వరాన్ని దేశ రాజధానిలో బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు. కడప జిల్లా సమగ్రభివృద్ధికి 25 వేలకోట్ల ప్యాకేజి రాయలసీమ సమగ్రభివృద్ధికీ లక్షకోట్ల ప్యాకేజి కేటాయించాలని డిమాండ్ చేసారు. నరేంద్రమోడీ 12 సంవత్సరాల పాలనలో మతోన్మాదాన్ని పెంచి పోషించడం తప్ప ఇంకొక కార్యక్రమం చేయలేదు. అయోధ్యలో జరిగిన భారీ దోపిడీపై ఎక్కడ కూడా మాట్లాడటం లేదు. 40 రోజుల్లో 70 సార్లు దొంగతనం జరిగితే మాట్లాడలేదు. విద్యార్థి, యువజన రైతు శ్రామిక ప్రజా వ్యతిరేక విధానాలపై సెప్టెంబర్ 01 చలో ఢిల్లీ లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగసుబ్బారెడ్డి, వీరశేఖర్, వెంకటశివ, బదుల్ల, సుబ్బారెడ్డి, వేణుగోపాల్, విజయలక్ష్మి, చంద్రశేఖర్, సుబ్బారాయుడు, శ్రీరాములు, మద్దిలేటి, బాలు, వెంకటరాములు, మస్తాన్, నాగేశ్వర్రావు, షావల్లి బద్వేలు ఏరియా సహాయ కార్యదర్శులు ఇమ్మానుయేల్, పీవీ రమణ, పదిగే వెంకటరమణ జిల్లా సమితి సభ్యులు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## పాఠశాలలకు పలు పరికరాలు వితరణ..



**చాగలమర్రి ఆగస్టు 12 నంది పత్రిక** మండల పరిధిలోని పెద్ద భోజనం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.23 వేల బ్యాటరీ ఇన్వర్టర్, రూ 20 వేల విలువగల స్పీకర్స్, చింతలచెరువు ఉన్నత పాఠశాలకు బీరువా కుర్చీ రూ 18 వేలు, 14 వేల రూపాయలు విలువగల బీరువాను బాలుర ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయుల సంఘం ( పి ఆర్ టి యు ) నాయకులు అందజేశారని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు మౌలాలి ఆంజనేయ రెడ్డి వితరణగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో అందజేశారు. నారాయణమూర్తి, రవి ప్రకాష్ రెడ్డి, మస్తాన్ భాష, దాదా పీర్, షాకీర్, భాస్కర్ రెడ్డి, షరీఫ్, సురేష్ బాబు, శివరామచంద్రన్, రామకృష్ణ సుబ్రహ్మణ్యం, మహేంద్ర నరసింహారెడ్డి, లక్ష్మయ్య మురళీమోహన్ రెడ్డి దస్తగిరి సహదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు

**అమ్మవారిని దర్శించుకున్న బీసి ఇందిరమ్మ**



**బనగానపల్లె ఆగస్టు 12నందిపత్రిక** నందవరం చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు ప్రాతః కాలముననే అమ్మరికి కుంకుమ అర్చనాలతో విశేషా పూజలు నిర్వహించారు. మంత్రి బీసి జనార్దన్ రెడ్డి సతీమణి బీసి ఇందిరమ్మ అమ్మవారి ని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సతీమణి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి పూజలు చేయించారు.

## చౌడేశ్వరి దేవస్థానం నందు అన్నదానం

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 12. (నంది పత్రిక ):** నంద్యాల పట్టణంలోని బైక్ పేటలో ఉన్న చౌడేశ్వరి దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షులు చెన్నా శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా బుధవారం ఉదయం అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చెన్నా శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, వైఎస్ఆర్సిపి లీడర్ పూన్న శేషయ్య, గుర్రం శ్రీనివాసులు చంద్రశేఖర్ వెంకటసుబ్బయ్య లక్ష్మీనరసయ్య, ఆదినారాయణ ప్రసాద్, చింతలపల్లె వాసు, గాజుల పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# మూతపడిన పాఠశాలను వెంటనే తెరిపించాలి

**ఎంఈఓ రామిరెడ్డికి**

**వినతిపత్రం అందజేసిన కోనేటమ్మపల్లె సంఘ పెద్దలు**

**నందికొట్కూరు ఆగష్టు 12( నంది పత్రిక)** నందికొట్కూరు మండలం కోనేటమ్మపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో మూతపడిన పాఠశాలను వెంటనే తెరిపించాలని కోరుతూ గ్రామ సంఘ పెద్దలు బుధవారం ఎంఈఓ రామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ కాలనీలో పాఠశాల అందుబాటులో లేకపోవడంతో చిన్నారులు ప్రతిరోజూ సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని వారు తెలిపారు. చిన్న వయసు పిల్లలు ప్రతిరోజూ అంత దూరం నడిచి పాఠశాలకు వెళ్లడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. మార్గమధ్యలో వీధికుక్కలు చిన్నారులను వెంబడిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఒంటరిగా పాఠశాలకు పంపేందుకు భయపడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రహదారులు బురదమయంగా మారి చిన్నారుల రాకపోకలకు మరింత ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. వర్షాలు పడిన సమయంలో పిల్లలు తడుస్తూ, ప్రమాదకర పరిస్థితుల్లో పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. పాఠశాల అందుబాటులో లేకపోవడం వల్ల కొందరు పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదని, దీనివల్ల వారి చదువుకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఎస్సీ కాలనీలో గతంలో కొనసాగిన పాఠశాలను తిరిగి ప్రారంభిస్తే కాలనీలోని చిన్నారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని సంఘ పెద్దలు పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి మూతపడిన



పాఠశాలను పునఃప్రారంభించాలని కోరారు. పాఠశాల భవనం, ఉపాధ్యాయుల నియామకం తదితర అంశాలను పరిశీలించి త్వరగా చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈఓ రామిరెడ్డి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘ పెద్దలు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను తెరిపించి చిన్నారుల విద్యకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దామోదర్ రెడ్డి సంఘ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటికీ సన్న బియ్యం ప్రతి కుటుంబానికి నాణ్యమైన బియ్యం: ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు ఆగష్టు 12( నంది పత్రిక)** నందికొట్కూరు పట్టణంలో నూతన ఏర్పాటు చేసిన సన్న బియ్యం విక్రయ కేంద్రాన్ని బుధవారం శాసనసభ్యులు గిత్త జయసూర్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులను అందుబాటు ధరల్లో అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సన్న బియ్యం విక్రయ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పలుచాని మహేశ్వర్ రెడ్డి,ఎస్ఎండి జమీల్, జాకీర్ హుస్సేన్, నిమ్మకాయల మోహన్, కళాకర్, కాటేపోగు నాగ సురేష్, గోవర్ధన్, డాక్టర్ వనజ, మల్లికార్జున్ రెడ్డి, భరత్ రెడ్డి, రెవిన్యూ అధికారులు,మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఉచ్చులో పులి బలి.. అటవీ అధికారి సస్పెన్షన్!

**ఏడుగురు ప్రొటెక్షన్ వాచర్లపై విచారణ**

**లభించిన ఆధారాలు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలింపు: డీడీ విఘ్నేష్ అప్పావ్**

**నంది పత్రిక ఆత్మకూరు..** ఆత్మకూరు: ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలో వేటగాళ్ల ఉచ్చుకు పెద్దపులి బలికావడం, ఆ విషయాన్ని అటవీ సిబ్బందే తొక్కిపెట్టడంపై ఉన్నతాధికారులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. అడవికి రక్షణగా ఉండాల్సిన సిబ్బందే ఉన్నతాధికారులకు కనీస సమాచారం ఇవ్వకుండా పులి కళేబరాన్ని దహనం చేయడం ఫారెస్ట్ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ దారుణ ఘటనకు సంబంధించి ఇందిరేశ్వరం బీట్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మెహబూబ్ బాషాను సస్పెండ్ చేస్తూ అటవీ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారంపై ఆత్మకూరు అటవీ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్ స్పందిస్తూ.. గతేడాది సెప్టెంబర్ నెలలోనే పెద్దపులి మరణించిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, వేటగాళ్లు వేసిన ఉచ్చులోనే పులి చిక్కుకుని మరణించిందని వెల్లడించారు. అసలు ఆ ఉచ్చు ఎవరు వేశారనే కోణంలో లోతుగా విచారణ జరుపుతున్నామన్నారు. అటవీ అధికారి బాషాతో పాటు ఏడుగురు ప్రొటెక్షన్ వాచర్ల ప్రమేయంపై సమగ్ర విచారణ కొనసాగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత ప్రొటెక్షన్ వాచర్లపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీడీ స్పష్టం చేశారు. పులిని దహనం చేసి దాదాపు ఏడాది కావస్తుండటంతో అక్కడ ఆధారాలను గుర్తించడం సవాలుగా మారిందని, అయినప్పటికీ సంఘటనా స్థలంలో లభించిన కొన్ని కీలక నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబొరేటరీకి తరలించినట్లు ఆయన తెలియజేశారు.

# స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టండి.

**కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.**





**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 12 నంది పత్రిక** ఆగస్ట్ 15న పోలీసు పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో నగరపాలక సంస్థ చేయాల్సిన ఏర్పాట్లను చక్కగా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి అధికారులకు సూచించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను బుధవారం సాయంత్రం కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరేడ్ గ్రౌండ్లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేయాల్సిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వేదిక ఏర్పాటు, పుష్పాలంకరణలు, విద్యుత్ దీపాల అలంకరణలు, రంగులు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు, పారిశుద్ధ్యం వంటివి అన్ని పక్కాగా చేపట్టాలని తెలిపారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి పనులు చేయించాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డి. ఈ. లు మహేష్, రాజు, తదితరులు ఉన్నారు.



# ఓటర్ల ప్రత్యేక సవరణపై ప్రత్యేక ప్రచార దినాలు

**జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 12 నంది పత్రిక** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక ప్రచార దినాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. 2026 ఆగస్టు 22, 23, 29, 30 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రత్యేక ప్రచార దినాల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా, సంబంధిత జాబితాలతో పాటు అవసరమైన 6, 7, 8, 8ఏ దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచి, ఓటర్లకు దరఖాస్తుల స్వీకరణ, సందేహాల నివృత్తి, మార్గదర్శకత్వం అందిస్తారన్నారు. 1819 సంవత్సరాల యువ ఓటర్లను పెద్దఎత్తున ఓటర్ల జాబితాలో నమోదు చేయడంతో పాటు, ముసాయిదా జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోయిన అర్హులైన ఓటర్లను గుర్తించి చేర్చేందుకు ఈ ప్రత్యేక ప్రచార దినాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక ప్రచార దినాలపై ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై భౌతిక పరిశీలన, స్థానిక విచారణ పూర్తి చేసి సంబంధిత ఎన్నికల నమోదు అధికారికి సమర్పించాలని తెలిపారు. అలాగే, స్వీకరించిన దరఖాస్తుల వివరాలను రోజువారీగా నమోదు చేయడంతో పాటు, దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రత్యేక ప్రచార దినాల్లో బూత్ స్థాయి అధికారులు విధులకు గైర్హాజరైతే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించి, సంబంధిత ఎన్నికల నమోదు అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి, బూత్ స్థాయి అధికారులపై క్రమశిక్షణ రాహిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## శ్రీశైలం దేవస్థానం లో శ్రీ సాక్షిగణపతి స్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం ఆగస్టు 12 (నంది పత్రిక)** లోక కల్యాణం కోసం దేవస్థానం ( 12.08.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలి .



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 12 (నంది పత్రిక):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ నాగ వీణ, ఎంపీడీవో భాగ్యలక్ష్మి బిఎల్ఓ లకు సూచించారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాలలో సర్ అనామలిస్టు జాబితా సవరణ ప్రక్రియపై తహశీల్దార్, ఎంపీడీవో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపీడీవో మాట్లాడుతూ సర్ సర్వే ప్రక్రియలో భాగంగా ఓటర్ జాబితా ముసాయిదా పూర్తయిందని ఇందులో 2002వ సంవత్సరం ఓటర్ జాబితాలో ప్రస్తుతం ఉన్న ఓటర్ జాబితాలో పేర్లలో వ్యత్యాసాలు ఉండడంతో బిఎల్వోలు సవరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సూపర్వైజర్ ముందు ఓటరును సరైన ధ్రువపత్రాలతో హాజరు పరిచిన అనంతరం సూపర్వైజర్ ఓటరు బిఎల్ఓ ఉన్న ఫోటోలు యాప్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## చిత్రేనిపల్లె ‘స్వర్ణ గ్రామం‘ కార్యాలయాన్ని సందర్శించిన నంద్యాల డీడీఓ



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 12 (నంది పత్రిక):** నంద్యాల డీడీఓ టి. శివారెడ్డి డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్ రెడ్డి తో కలిసి రుద్రవరం మండలంలోని చిత్రేనిపల్లె ‘స్వర్ణ గ్రామం‘ కార్యాలయాన్ని సందర్శించిసిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యాలయ సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, రికార్డులన్నింటినీ ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, ప్రస్తుతం కొనసాగుతున్న వాట్సాప్ ‘మన మిత్ర‘ ట్రైనింగ్, ఎస్ఐఆర్-2026, ఆధార్ లేని పిల్లల ధృవీకరణ, అవేర్ యాప్ రిజిస్ట్రేషన్ మరియు ఓఓఎస్సీ (బడి బయట ఉన్న పిల్లల) వెరిఫికేషన్ వంటి సర్వేలు, కార్యక్రమాలన్నింటినీ ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఆయన వెంట స్వర్ణ గ్రామం కార్యాలయాల సిబ్బంది ఉన్నారు.

## తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలకు కుర్చీల విరాళం..



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 12 (నంది పత్రిక):** రుద్రవరం ఏపీమోడల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ అభివృద్ధికి తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూపాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకుని యశస్విని తాత రెండు కుర్చీలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వారికి పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావడం ఎంతో స్ఫూర్తిదాయకమని, ఇలాంటి సహకారం విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని కల్పించేందుకు దోహదపడుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## యువతే దేశ ప్రగతికి అసలైన వెన్నముక

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**






**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 12 నంది పత్రిక** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని టీఎస్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నాడు “ ఆస్క్ అఖిల “పేరుతో నిర్వహించిన ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్య అతిథిగా పాల్గొని, వివిధ కళాశాలల విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. విద్య, ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి మరియు ఉన్నత చదువులపై విద్యార్థులు అడిగిన పలు కీలక ప్రశ్నలకు ఆమె ఓపికగా సమాధానమిచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గ యువతకు అన్ని వేళలా అండగా ఉంటామని, యువతే దేశ ప్రగతికి అసలైన వెన్నెముక అని కొనియాడుతూ, ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని, ఆ లక్ష్య సాధన కోసం దీక్ష, పట్టుదలతో చదివి విభిన్న నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల ఆలోచనలను నేరుగా తెలుసుకుని, వారి ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి తగిన సహకారం అందించడమే ఈ “ ఆస్క్ అఖిల “కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంత విద్యాసంస్థల అధినేత అనంతరామ సుబ్బారెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# శ్రీశైలం దేవస్థానంలో13వ తేదీ నుంచి శ్రావణమాసోత్సవాలు ప్రారంభం

**ఆగష్టు 13 నుంచి సెప్టెంబరు 12 వరకు శ్రావణమాసోత్సవాలు**

**భక్తులకు అసౌకర్యం కలుగకుండా వివిధ ఏర్పాట్లు**

**రద్దీరోజులలో ఆర్జిత అభిషేకాల నిలుపుదల**

**రద్దీరోజులలో రాత్రివేళలో మాత్రమే పరిమితంగా స్పర్శదర్శనాలు**

**మూడుశుక్రవారాలలో ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు**



**శ్రీశైలం ఆగస్టు 12 (నంది పత్రిక)** ఆగష్టు 13 నుంచి సెప్టెంబరు 12 వరకు శ్రావణమాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలిపారు. ఈ మాసోత్సవాలలో అధికసంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శిస్తారన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచేకాకుండా కర్ణాటక మరియు పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కూడా భక్తులు శ్రావణంలో ఆలయాన్ని సందర్శిస్తారన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులకు వసతి, మంచినీటిసరఫరా, సౌకర్యవంతమైన దర్శనం, సాధారణ రోజులలో శ్రీస్వామిఅమ్మవార్ల ఆర్జితసేవలు, అన్నప్రసాదాల వితరణ, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగు మొదలైన వాటికి సంబంధించి పలు ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు.సామాన్య భక్తుల సౌకర్యార్థం శ్రావణశనివారాలు, శ్రావణ ఆదివారాలు, శ్రావణసోమ వారాలు, వరలక్ష్మీవ్రతం, శ్రావణపౌర్ణమి మొదలైన రోజులలో ( మొత్తం 19 రోజులపాటు) గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక అభిషేకాలు, అమ్మవారి కుంకుమార్చనలు పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయన్నారు. అదేవిధంగా ఉదయాస్త మానసేవ, ప్రాత:కాల సేవ, ప్రదోషకాలసేవ పూర్తిగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఈ రోజులలో రాత్రివేళలో మాత్రమే పరిమితంగా స్వామివారి స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కాగా ఆగష్టు 18, సెప్టెంబరు 1 మరియు సెప్టెంబరు 8వ తేదీలలో ( మంగళవారాలలో) ఉదయం వేళ గర్భాలయ అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయన్నారు. శ్రావణమాసంలోని మిగతా సాధారణ రోజులలో గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక అభిషేకాలు, కుంకుమార్చనలు యథావిధిగా కొనసాగుతాయన్నారు.ప్రస్తుతం అమలులో ఉన్న విధంగానే ప్రతీరోజు వేకువజామున గం.3.00లకే ఆలయద్వారాలు తెరచి మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాత:కాలపూజలు జరిపించబడుతాయన్నారు. ఉభయదేవాలయాలలో గం.4.30 నుంచి మహామంగళహారతులు ప్రారంభించబడుతాయన్నారు. మహామంగళహారతుల ప్రారంభం నుంచే అనగా గం.4.30లకే భక్తులను దర్శనాలకు అనుమతించడం జరుగుతుందన్నారు. సాయంత్రం గం. 4.00ల వరకు ఈ సర్వదర్శనం కొనసాగించబడుతుందున్నారు. తిరిగి సాయంకాలం గం.4.00 నుంచి ఆలయశుద్ధి కార్యక్రమం నిర్వహించి మంగళ వాయిద్యాలు, ప్రదోషకాలపూజలు, సుసాంధ్యం తరువాత గం.5.30ల నుంచి మహామంగళహారతులు ప్రారంభించ బడుతాయన్నారు. మహామంగళహారతుల ప్రారంభం నుంచే అనగా సాయంకాలం గం.5.30ల నుంచే దర్శనాలు కొనసాగుతాయన్నారు.

**ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు** ఇంకా వారు మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తుల సౌకర్యార్థమై మూడు పర్యాయములు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిపించబడుతాయన్నారు. శ్రావణ రెండవ శుక్రవారం ( 21.08.2026), శ్రావణమూడవ శుక్రవారం ( 28.08.2026) మరియు నాల్గవ శుక్రవారం ( 04.09.2026) సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ ఉచిత వరలక్ష్మీవ్రతంలో ఒక్కొక్క పర్యాయంలో 1500 మందికి అవకాశం కల్పించ బడుతుందన్నారు. రెండవ పర్యాయం జరిగే ఉచిత వరలక్ష్మీవ్ర తంలో ప్రత్యేకంగా 1000 మంది శివసేవకులకు అవకాశం కల్పించబడుతుందన్నారు. మూడవ పర్యాయం జరిగే ఉచిత వరలక్ష్మీవ్రతంలో ప్రత్యేకంగా 750 మంది చెంచు ముత్తైదవలకు, 750 మంది ఇతర ముత్తైదవలకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సామూహిక వరలక్ష్మీవ్రతం జరిపించుకునే భక్తులందరికీ ప్రసాదాలతో పాటు చీర మరియు రవిక వస్త్రం, గాజులు, పసుపుకుంకుమలు, కైలాసకంకణాలు, శ్రీశైలప్రభ మాసపత్రిక, వృక్షప్రసాదంగా దేవతా వృక్షం కూడా అందజేయబడుతాయన్నారు. వ్రతకర్తలకు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించడంతో పాటు అన్నప్రసా దవితరణ భవనములో భోజన ప్రసాదం కూడా అందజేయ బడుతుందన్నారు. వ్రతకర్తలను అలంకార దర్శనమునకు మాత్రమే అనుమతించబడుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూకాంప్లెక్స్‌లోని భక్తులకు నిరంతరం మంచినీరు, బిస్కెట్లు, అల్పాహారం అందజేయబడు తాయన్నారు. ఉదయం వేళలో వేడిపాలు కూడా అందజేయ బడుతాయన్నారు. భక్తులకు సేవలు అందించేందుకుగాను శ్రావణమాసంలో రద్దీరోజులందు కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయన్నారు. శ్రావణ రద్దీరోజులలో దాదాపుగా కార్యాలయ సిబ్బంది అందరు ప్రత్యేక విధులను నిర్వహిస్తారన్నారు. భక్తులకు అన్నప్రసాదవితరణ భవనములో ఉదయం గం.10.30ల నుండి అన్నప్రసాదాల వితరణ చేయడం జరుగుతుందన్నారు. అలాగే అన్నప్రసా దవితరణ భవనములో రాత్రి గం. 7.00ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడిందన్నారు.

ధర్మప్రచారంలో భాగంగా శ్రావణమాసంలో అఖండశివభజనలను నిర్వహిస్తున్నట్లుగా వారు పేర్కొన్నారు. దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను భక్తులు వినియోగించుకోవాలని దర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి వారు కోరారు.

## చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న కాటసాని జయమ్మ



**బనగానపల్లె ఆగష్టు 12 నందిపత్రిక** నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదినం సందర్భంగా మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ బుధవారం అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారికి బోనం సమర్పణకు ఆలయానికి చేరుకున్న ఆమెకు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.కార్యక్రమం లో శేఖర్ గౌడ్,వడ్డే వెంకట రమణ, గణేశ్ యాదవ్,మురళీ,సురేంద్ర,లోకేష్ రెడ్డి, హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన... కాటం శివారెడ్డి





**జూపాడుబంగ్లా, ఆగస్టు: 12 : (నంది పత్రిక)** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కాటం శివారెడ్డి మర్యాద పూర్వకముగా తాడేపల్లె పాలేసులో బుధవారం కలిశారు. సలహా దారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని జూపాడు బంగ్లా మండలం భాస్కరాపురం గ్రామంకి చెందిన కాటం శివారెడ్డి కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాజీ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై కాటం శివారెడ్డి చర్చించారు.

## అదనపు కట్నం కోసం వేధిస్తున్న వారిపై కేసు నమోదు

### - ఎస్సై జయ శేఖర్

**కొత్తపల్లి – నంది పత్రిక :** అదనపు కట్నం వేదిస్తున్న 5 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జయశేఖర్ బుధవారం రాత్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలమేరకు మండలంలోని దుద్యాల గ్రామానికి చెందిన యోగానంద రెడ్డి, రామతులసిల కూతురు లక్ష్మీ శివాణి అనే మహిళను 2022 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం, గద్వాల జిల్లా, పెద్దపోతులపాడు గ్రామానికి చెందిన లోకేశ్వరరెడ్డి, లీలావతమ్మల కుమారుడు శశిధర్ రెడ్డికి పెళ్లి జరిగింది. అయితే శశిధర్రెడ్డి కుటుంబ సభ్యులు అతని గవర్నమెంట్ జాబు ఉందని చెప్పి పెళ్లి చేశారు. కాకపోతే అతనికి ప్రభుత్వ ఉద్యోంలేదని తెలిసింది. అయిన సర్దుకుపోయి కాపురం చేస్తుంది లక్ష్మీశివాణి. అయితే వీరికి ఒక కూతురు కూడా పుట్టింది. అయితే శశిధర్ రెడ్డి తరచూ భార్య లక్ష్మీ శివాణిని తన తల్లి,దండ్రులు కుటుంబ సభ్యులతో కలసి అదనపు కట్నంకోసం వేధిస్తున్నారు. ఆమె వారి వేధింపులు తట్టుకోలేక అక్కడినుంచి తన సొంతగ్రామమైన దుద్యాలకు వచ్చిందని తెలిపారు. బుధవారం పోలీసు స్టేషన్కువచ్చి వారిపై పిర్యాదు చేసిందని. ఆమె పిర్యాదు మేరకు భర్త శశిధర్, తల్లి,దండ్రులతో పాటు మరో ఇద్దరుపై వరకట్నం కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

# జాతీయ జెండా ర్యాలీని ప్రారంభించిన డీఎస్పీ శ్రీనివాసరావు





### స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను విద్యార్థులు మరువ రాదు డిఎస్పి శ్రీనివాసరావు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు12నంది పత్రిక** స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను విద్యార్థులు ఎన్నటికీ మరవరాదని ఆళ్లగడ్డ డిఎస్పి శ్రీనివాసరావు సూచించారు బుధవారం నాడు పట్టణంలోని నిర్వహించిన ఇంటింటికి జాతీయ జెండా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశానికి 79 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పూర్తిచేసుకుని 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకునేందుకు అందరం సిద్ధమవుతున్నామన్నారు జాతీయ జెండా స్వాతంత్ర పోరాటంలో అందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని జాతీయ జెండా మన దేశ సమగ్రత సార్వభౌమత్వాన్ని ప్రతిబింబం ఈ జాతీయ జెండా దేశం అంటే భిన్నత్వంలో ఏకత్వం కులాలు మతాలు విభజన ఆచార సంప్రదాయాలు ఉన్నాయని మనమంతా భారతీయులమన్నారు స్వాతంత్ర సంబరాల్లో భాగంగా నూరు మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ప్రైవేట్ స్కూలు యాజమాన్యం పోలీసు రెవెన్యూ శాఖల సమన్వయంతో ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. అంతకుముందు స్థానిక సీఐ కార్యాలయం నుండి త్రివర్ణ పతాకంతో భారీ ర్యాలీని డిఎస్పి శ్రీనివాస్ రావు సిఐ నాగరాజారావు ఎస్సైలు పకీరయ్య శ్రీనివాస గౌడ్ రామకృష్ణారెడ్డి తో కలసి ప్రారంభించారు ఈ ర్యాలీ లో విద్యార్థులు భారతమాత వేషధారణలో భారత్ మాతకు జై, జాతీయ గీతాలతో మెయిన్ బజార్ ,పాత బస్టాండ్ టీబీ రోడ్డు మీదుగా నాలుగు రోడ్ల సెంటర్ చేరుకున్న ర్యాలీ ఈ కార్యక్రమంలో

అపుష్మ నాయకులు టి అమీర్ భాష కోశాధికారి ,వై చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ,విశ్వశాంతి హై స్కూల్, ఐడిఎస్ హై స్కూల్, కే పి జి హై స్కూల్, ప్రజ్ఞ హైస్కూల్ ,రాఘవేంద్ర హై స్కూల్ ,అరుణోదయ, యూపీ స్కూల్ విద్యార్థు పాల్గొన్నారు.

## చలో ప్యాపిలి కార్యక్రమం జయప్రదం చేయండి .

### ఎం ఈ ఆర్ పి ఎస్



**జూపాడుబంగ్లా ఆగస్టు 12 (నంది పత్రిక)** ఎస్టీ సాధన కొరకై ఈనెల 14వ తేదీ నిర్వహించే చలో ప్యాపిలి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.నందికొట్కూరు మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి తాలూకా అధ్యక్షులు నల్లబోతుల రాముడు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీన ప్యాపిలో జరిగే ఎస్టీ సాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ,జూపాడుబంగ్లా మండల పరిధిలోని వాల్మీకి సోదరులందరూ యువకులందరూ భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు యూత్ అధ్యక్షులు సురేష్ నాయుడు, రాఘవేంద్ర నాయుడు, చిననాయుడు,రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలకు పటిష్ట చర్యలు



### క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల, బ్యూరో , ఆగస్టు 12(నంది పత్రిక):–** నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్, వైద్య బృందంతో కలిసి ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ) పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రిటికల్ కేర్ యూనిట్‌లో మొదటి అంతస్తు నిర్మాణ పనులు పూర్తయ్యాయని, రెండో అంతస్తు నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జజఖ అందుబాటులోకి వచ్చిన అనంతరం అత్యవసర, తీవ్ర అనారోగ్యంతో ఉన్న రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో అన్ని రకాల ఆపరేషన్ థియేటర్లను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో గతంలో ఉన్న నీటి ఎద్దడి సమస్యను సంప్ నిర్మాణం ద్వారా పరిష్కరించామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం అన్ని వార్డులకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా నీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. రోగులకు ప్రభుత్వం అందిస్తున్న ఆహారం నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గైనకాలజీ వార్డులోని రోగులకు హై–ప్రోటీన్ డైట్, ఇతర రోగులకు సాధారణ డైట్, విధుల్లో ఉన్న వైద్యులకు అవసరమైన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. రోగులకు నాణ్యమైన ఆహారం అందుతున్నదీ లేనిదీ నిర్ధారించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన వైద్య విభాగం, సేవలపై సరైన సమాచారం అందించేందుకు హెల్ప్ డెస్క్ సేవలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు. రోగులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి రోగికి ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఉచిత వైద్య చికిత్స అందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ×జఖలో చికిత్స పొందుతున్న రోగుల బంధువులు ఆందోళనకు గురయ్యే అవకాశం ఉన్నందున, వారితో సిబ్బంది సౌమ్యంగా, ఓర్పుతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రోగుల బంధువులకు పరిస్థితిని స్పష్టంగా వివరించి, వారికి అవసరమైన సమాచారం అందించేలా సిబ్బందికి క్రమం తప్పకుండా ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య సేవల నాణ్యత, పరిశుభ్రత, మౌలిక వసతులు, రోగుల సౌకర్యాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు.



## వాల్మీకి ఆలయ సమస్యల పరిష్కారం పై స్పందించిన ఎమ్మెల్యే గౌరు చరితమ్మకు ధన్యవాదాలు గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు.



**నందికొట్కూరు ఆగష్టు 12( నంది పత్రిక )** కేతవరం గ్రామం లో మహర్షి వాల్మీకి ఆలయ సమస్యలపై పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితమ్మ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని స్పందనగా ఆమె బుధవారం గ్రామంలో వాల్మీకి ప్రజలతో కలిసి పర్యటించి ఆలయాన్ని సందర్శించి పరిశీలించడం , సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఎంతో సంతోషదాయకమని ఆమెకు వాల్మీకి ప్రజల తరఫున వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కేతవరం గ్రామంలో మహర్షి వాల్మీకి ఆలయ ప్రహరీ గోడ సమస్య, శాశ్వత పట్టా, స్థానిక ప్రజల సమస్యలపై విన్నవించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే గౌరు చరితమ్మ స్పందించడం, ఆలయ ప్రహరి కోట నిర్మాణానికి అనుమతులు కల్పించడం, శాశ్వత పట్టా మంజూరు చేయడం అభినందించదగిన విషయం అన్నారు. వాల్మీకి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించే అధికారులతో మాట్లాడి పరిష్కారాన్ని కృషి కి చూపిన చొరవ హర్షించదగిన విషయమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే చొరవతో ఆలయ అభివృద్ధి జరిగి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావాలని స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ బోయ గోవర్ధన్, బోయ కృష్ణ, బోయ వెంకటేశ్వర్లు, బోయ శ్రీను, వెంకట్,సాయి, గ్రామ వాల్మీకి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# జర్నలిస్టులందరికీ ఇళ్లు.. అందరికీ గుర్తింపు!

## అదే ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం లక్ష్యం




**విశాఖపట్నం బ్యూరో చీఫ్ ఆగస్టు 12: నంది పత్రిక** ఏపీలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్లు, గుర్తింపు లభించేలా కృషి చేయడమే ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం (ఏపీజేఎఫ్) ప్రధాన లక్ష్యమని సంఘం ఫౌండర్, గౌరవాధ్యక్షుడు చెవుల కృష్ణాంజనేయులు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం ఏపీజేఎఫ్ నిరంతరం కృషి చేస్తోందన్నారు.విశాఖపట్నంలోని ఓ హోటల్‌లో ఏపీజేఎఫ్ మహాసభ సన్నాహక కార్యక్రమాలపై బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అలాగే జర్నలిస్టుల కోసం ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు.60 ఏళ్లు నిండిన లేదా 25 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాంకేతిక కారణాలతో ఇంకా అక్రిడిటేషన్ కార్డులు పొందని అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు.అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా ఆయా మీడియా సంస్థలు జారీ చేసే గుర్తింపు పత్రాల ఆధారంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ప్రతి ఏడాది వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా జర్నలిస్టుల రైల్వే పాస్ సమస్యను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, ఈ అంశంపై త్వరలో కేంద్ర మంత్రిని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెవుల కృష్ణాంజనేయులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కీలకంగా మారిన యూట్యూబ్ ఛానళ్ల గుర్తింపునకు స్పష్టమైన విధి విధానాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**వ్యక్తిగత ప్రయోజనం కోసం కాదు..**
**జర్నలిస్టుల సంక్షేమం కోసమే....**

ఏపీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శివ రాజేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను నిరంతరం ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న సంఘం ఏపీజేఎఫ్ అని అన్నారు. వ్యక్తిగత లబ్ధి తమ ధ్యేయం కాదని, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఏపీజేఎఫ్ మహాసభ నిర్వహణ కోసం అడహాక్ కమిటీ కన్వీనర్లుగా సీనియర్ జర్నలిస్టులు బి. రవికాంత్, పి.ఏ. రావు, వై. నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, యూసఫ్ ను ప్రకటించారు. విశాఖ ఉమ్మడి జిల్లా మహాసభ సందర్భంగా కొత్త జిల్లాల కమిటీలను కూడా ప్రకటిస్తామని శివ రాజేష్ తెలిపారు.సీనియర్ జర్నలిస్టు బి. రవికాంత్ మాట్లాడుతూ ఏపీజేఎఫ్ మహాసభను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులందరూ సహకరించాలని కోరారు.

**ఏపీజేఎఫ్ ప్రధాన డిమాండ్లు**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. జర్నలిస్టుల కోసం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి.60 ఏళ్లు నిండిన లేదా 25 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.సాంకేతిక కారణాలతో అక్రిడిటేషన్లు రాని అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిటేషన్లు మంజూరు చేయాలి.అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా ఆయా మీడియా సంస్థల గుర్తింపు పత్రాల ఆధారంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి.

సంప్రదించండి: 9441343149 , 8187897203

# పర్యాటక కేంద్రంలో అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 12 నంది పత్రిక**పర్యాటక కేంద్రాలు అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ అధికారులను ఆదేశించారు పశ్చిమగోదావరి జిల్లా తీర ప్రాంతమైన పేరుపాలెం మోళ్లపర్రు, కేపీ పాలెం, పెదమైన వానిలంక పర్యాటక కేంద్రాలను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం పేరుపాలెం సౌత్ బీచ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ గ్రామంలోని మత్స్యకారులు , రైతులు మధ్య ఉన్న సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోవాలన్నారు. పర్యాటక ప్రాజెక్ట్ ల ఏర్పాటుకు ముందుకు వస్తే వెంటనే అనుమతులు ఇస్తామన్నారు. పేరుపాలెం ప్రాంతంలో పూర్తిస్థాయిలో పర్యాటక అభివృద్ధి కొరకు ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు, రైతులతో చర్చించారు. వివిధ ప్రాజెక్టులు ముందుకు సాగటానికి సానుకూలంగా స్పందించి కోర్టు కేసులను పరిష్కరించుకోవడానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో దాసిరాజు జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ వెంకట అప్పారావు, రెవెన్యూ, సర్వే అధికారులు మత్స్యకారులు తీర ప్రాంతం రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి






## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, బ్యూరో చీఫ్ ఆగస్టు 12, నంది పత్రిక:** దేశ,రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భీమవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్వో కార్యాలయం లో ఉన్న అమరవీరుల స్థూపంవద్ద నుండి ప్రకాశం చౌక్ వరకు కొనసాగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ముందుగా అమరవీరుల స్తూపం వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజలలో దేశభక్తి జాతీయ స్ఫూర్తి పొందించుకునేందుకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా నేడు హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి, జాతీయ స్ఫూర్తి పెంపొందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. హర్ ఘర్ తిరంగా ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి ,అసిస్టెంట్ కమిషనర్ ఎ.రాంబాబు, విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు. సివి రామన్ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు, రెవిన్యూ, మున్సిపల్, సచివాలయలా సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో హెచ్ఐవి,ఎయిడ్స్ నియంత్రణ, అవగాహనపై ప్రజల్లో కళాజాతాల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమం.






## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 12 నంది పత్రిక** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, పిఏసి చైర్మన్, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు హెచ్ఐవి "ఎయిడ్స్ అవగాహన అందరి బాధ్యత" గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు నెలలపాటు ఎయిడ్స్ నియంత్రణ, అవగాహన పై కళా జాతాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా హెచ్ఐవి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, పరీక్షలు, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు.యువత హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడకుండా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ చాలావరకు అదుపులో ఉందన్నారు. రెండు నెలల పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఎయిడ్స్ నియంత్రణ, అవగాహన, చికిత్సలపై కళ జాతాల ద్వారా విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది అన్నారు. సమాజంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేదల ఆరోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు కోట్లాది రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. భీమవరం నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలలో 8 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ నుండి పేదలకు వైద్యం నిమిత్తం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎ.రవిబాబు, డిసిహెచ్ఎస్ పి. సూర్యనారాయణ, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్ లక్ష్మణ్ జితానంద్, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి కిరణ్, ఆసుపత్రి వైద్యులు 102 సిబ్బంది, ఏఎంసీ మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలకు వరం "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్"

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 12 నంది పత్రిక** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచడంతో పాటు, బాలింతలను సురక్షితంగా ఇంటికి చేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్" సేవలను అందిస్తోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో తల్లి బిడ్డఎక్స్‌ప్రెస్ వాహనాలను బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం జిల్లాకు 13 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు కేటాయించింది అన్నారు. గర్భిణీ స్త్రీలు, తల్లి బిడ్డ వైద్య పరీక్షల నిమిత్తం ఈ వాహనాలను ఉపయోగించుకోవచ్చు అన్నారు. మాతృ శిశు మరణాలు తగ్గించడానికి ప్రభుత్వం ముందు చూపుతో ఈ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. 102,104 నంబర్లకు కాల్ చేస్తే వాహనం వారి ఇంటి వద్దకు వచ్చి వైద్య చికిత్స అనంతరం తిరిగి ఇంటికి సురక్షితంగా ఉచితంగా చేర్చడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు ఈ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లి బిడ్డలకు,గర్భిణీలకు మెరుగైన సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసిందన్నారు. గర్భిణీలు, బాలింతలు వైద్య కోసం తల్లి బిడ్డల ఎక్స్‌ప్రెస్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు డెలివరీ సమయంలో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రభుత్వం ఆలోచించి తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలను ఏర్పాటు చేసింది అన్నారు. గర్భిణీ స్త్రీ డెలివరీ సమయానికి ముందుగా102, 104 కాల్ చేస్తే వాహనం గర్భిణీ స్త్రీలను ఆసుపత్రి తీసుకొస్తుంద న్నారు. కాన్పు అనంతరం తల్లి బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేరుస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను గర్భిణీ స్త్రీలు,బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎ.రవిబాబు, డిసిహెచ్ఎస్ పి. సూర్యనారాయణ, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్ లక్ష్మణ్ జితానంద్, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి కిరణ్, ఆసుపత్రి వైద్యులు 102 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండైన చార్టర్డ్ విమానం.. ఢిల్లీ నుంచి వచ్చిన సీఎం రమేశ్, గంటా శ్రీనివాసరావు

ఆంధ్రప్రదేశ్ పౌర విమానయాన చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఉత్తరాంధ్ర దశాబ్దాల కలను సాకారం చేస్తూ నిర్మించిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం తొలిసారిగా ఓ ప్రత్యేక విమానం విజయవంతంగా ల్యాండ్ అయింది. దేశ రాజధాని ఢిల్లీ నుంచి బయలుదేరిన ఈ విమానంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భోగాపురం గడ్డపై అడుగుపెట్టారు. ఈ చారిత్రక ఘట్టంతో విమానాశ్రయం పూర్తిస్థాయి కార్యకలాపాలకు సర్వం సిద్ధమైనట్లు స్పష్టమైన సంకేతాలు వెలువడ్డాయి.ఈ నెల 17వ తేదీ తర్వాత భోగాపురం నుంచి సాధారణ వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విమానాశ్రయ రన్‌వే సన్నద్ధత, ఇతర నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఎంపీ, ఎమ్మెల్యే ఇక్కడికి విచ్చేశారు. వారి రాకతో ఎయిర్‌పోర్టులో సందడి వాతావరణం నెలకొంది.

**అభివృద్ధికి చోదక శక్తిగా అల్లూరి ఎయిర్‌పోర్ట్**

విశాఖ నగరానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో, విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలో నిర్మించిన ఈ విమానాశ్రయానికి "అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం"గా నామకరణం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఇదే కావడం విశేషం. ఆగస్టు 1న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ ప్రాజెక్టు, ఇప్పుడు వాణిజ్య సేవలకు సిద్ధమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ జీఎంఆర్ (+వీ=) గ్రూప్, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (ౡౡ) పద్ధతిలో సుమారు రూ. 5,000 కోట్ల వ్యయంతో తొలి దశను పూర్తి చేసింది. బోయింగ్ 777, 787, ఎయిర్‌బస్ ౘ330 వంటి భారీ విమానాలు సైతం సులభంగా ల్యాండ్ అయ్యేందుకు వీలుగా 3,800 మీటర్ల పొడవైన రన్‌వేను నిర్మించారు. ప్రారంభంలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యంతో టెర్మినల్‌ను రూపొందించారు.

# అమ్మపాలెం అభివృద్ధికి నూతన అధ్యాయం





### రోడ్డుతో పాటు మనసులు గెలిచిన ఎమ్మెల్యే కూటమికి కృతజ్ఞతలు... అమ్మపాలెం ప్రజల హర్షం రూ.2.91 కోట్లతో అమ్మపాలెం గ్రామం సర్వతోముఖాభివృద్ధి

**జంగారెడ్డిగూడెం బ్యూరో చీ ఫ్ ఆగస్టు 12 నంది పత్రిక**

రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో అమ్మపాలెం గ్రామం సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. మద్యపాన నిషేధ గ్రామంగా రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చుకున్న అమ్మపాలెంలో బుధవారం రూ.1.94 కోట్లతో చేపట్టనున్న నూతన బీటీ రోడ్డు పనులకు చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలతో కలిసి గ్రామంలో డోర్ టు డోర్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.అమ్మపాలెం పంచాయతీకి రెండేళ్లలో రూ.2.91 కోట్ల నిధులుఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మపాలెం గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. గత రెండేళ్లలో గ్రామానికి కేటాయించిన నిధుల వివరాలను ఆయన వెల్లడించారు. గ్రామంలో జజ రోడ్ల నిర్మాణానికిలి: 50 లక్షలుపంచాయతీ భవన నిర్మాణానికిలి:32 లక్షలుసీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారాలి: 15 లక్షల నూతన బీటీ రోడ్డులి: 1.94 కోట్లు"ఇదంతా కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, ఎన్డీయే కూటమి నాయకత్వానికి నిదర్శనం. మేము ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నాం" అని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

**నియోజకవర్గంలో రోడ్ల జాలం**నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం టెండర్లు పిలిపించి ఒకటి రెండు రోడ్లు తప్ప మిగతా అన్ని రోడ్ల పనులు పూర్తి చేశామని అన్నారు. త్వరలోనే లక్కవరం నుంచి నిమ్మలగూడెం వరకు మరో రోడ్డుకు శంకుస్థాపన చేస్తానని, అమ్మపాలెం, కట్టపోదలవారిగూడెం గ్రామాల్లో ప్రతి వీధికి సి సి రోడ్డు ఏర్పాటు చేశామని తెలిపారు. పంచాయతీ భవన నిర్మాణం కూడా త్వరలో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి వస్తానని హామీ ఇచ్చారు.చెప్పార సంక్షేమంలో ఏపీ అగ్రస్థానంరెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల ద్వారా కోట్ల రూపాయలు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ అయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, ఇది జాతీయ స్థాయి అధ్యయన సంస్థ సర్వేలో కూడా తేలిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త రోడ్డు మంజూరైనందుకు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడల్లో ఏపీని ప్రపంచ స్థాయికి చేర్చడమే సీఎం నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం






### అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు అమలాపురం బాలయోగి ఘాట్‌లో 'అమరావతి ఛాంపియన్ షిప్ 2026' పోటీలు ప్రారంభం

**అమలాపురం బ్యూరో చీఫ్ ఆగస్టు 12 నంది పత్రిక**

అమలాపురంలోని జి.యం.సి. బాలయోగి స్టేడియం (ఘాట్) వద్ద స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మరియు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 'అమరావతి ఛాంపియన్ షిప్ 2026' పోటీలను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ రవిరాల తో కలసి అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అధికారికంగా ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలు ఆగస్టు 12 నుండి ఆగస్టు 13 వరకు జరగనున్నాయి. 17 సంవత్సరాల లోపు మరియు 23 సంవత్సరాల లోపు రెండు విభాగాలలో, మొత్తం 12 రకాల క్రీడా అంశాలలో (ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖో-ఖో, వెయిట్‌లిఫ్టింగ్, వాలీబాల్, యోగా) నియోజకవర్గ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని ప్రపంచ స్థాయి 'స్పోర్ట్స్ క్యాపిటల్' గా తీర్చిదిద్దడానికి ఎంతో తపనపడుతున్నారు. ప్రపంచ క్రీడా పటంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందంజలో ఉంచడమే ఆయన ప్రధాన లక్ష్యం.మన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రీడాకారులు ఈ అమరావతి ఛాంపియన్ షిప్‌లో తమ ప్రతిభను చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి. పోటీల్లో పాల్గొనే ప్లేయర్లందరికీ మన జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరం మరియు కలెక్టర్ గారు అన్ని విధాలా సంపూర్ణ సపోర్ట్ అందిస్తాం. మీరు క్రమశిక్షణతో ఆడి, విజయాలు సాధించి తిరిగొచ్చిన తర్వాత మీకు జిల్లా తరఫున ఘన స్వాగతం పలుకుతాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ రవిరాల గారు, స్థానిక అధికారులు, క్రీడా ప్రాధికార సంస్థ ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు సంతృప్తికరమైన రీతిలో సేవలు అందాల్సినబాధ్యత అధికారులపై ఉంది

### జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి

**ఏలూరు బ్యూరో చీఫ్, ఆగష్టు, 12 నంది పత్రిక:** ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు సంతృప్తికరమైన రీతిలో సేవలు అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి (పబ్లిక్ పాజిటివ్ పెర్సెప్షన్) పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని , వాటిని ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రిజిస్ట్రేషన్, ఆర్టీసీ, గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం, అన్నా కేంటీన్ల నిర్వహణ, ఐసిడిఎస్., రెవిన్యూ సేవలు, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, రేషన్ పంపిణీ, మెప్మా, డిఆర్డిఏ , గిరిజన సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలలు, వైద్య ఆరోగ్య శాఖ, తదితర ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలలో అధికారులకు జవాబుదారీతనం పెంచేందుకు సేవలు పొందిన ప్రజలనుండి రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా అభిప్రాయాలను తెలుసుకుంటున్నదన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి అధికారుల పనితీరుకు కొలమానమన్నారు. ప్రజల అభిప్రాయాలలో తక్కువ సంతృప్తి స్థాయిలలో ఉన్న శాఖల అధికారులు, తమ శాఖల సేవలలో లోపాలను తెలుసుకుని, తమ పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు.



లబ్ధిదారులు తమ అభిప్రాయాలను తెలియజేయడంలో అవగాహన కలిగించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, డిఎఫ్ఓ పి .వి. సందీప్ రెడ్డి, డిఆర్ఓ ఎం. శ్రీదేవి, జిల్లాపరిషత్ సీఈఓ జగదాంబ, డిపిఓ మల్లికార్జునరావు, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, డిఎంహెచ్ఓ డా.శోభ, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ట్రాన్స్కో ఎస్ఈ అంబేద్కర్ , డ్వామా పిడి కె. వి. సుబ్బారావు, సిపిఒ శ్రీనివాసరావు, ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలపై రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష



**అమరావతి బ్యూరో చీఫ్ ఆగస్టు 12 నంది పత్రిక** హై లెవల్ మీటింగ్ కు డీజీపీ నుంచి స్టేషన్ హౌస్ అఫీసర్ల వరకూ రాష్ట్రవ్యాప్తంగా పోలీసు అధికారులు హాజరు - సమావేశంలో పాల్గొన్న హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు - వర్చువల్ గా హాజరైన రేంజ్ ఐజీలు, డీఐజీలు, జిల్లాల ఎస్పీలు, డీఎస్పీ, ఇనస్పెక్టర్లు, ఎస్ఐలు - మొత్తం 12 వందలకు పైగా పోలీసు స్టేషన్ల నుంచి ఎస్ హెచ్ ఓలు సహా, వివిధ ప్రాంతాల నుంచి వర్చువల్ గా సమావేశంలో పాల్గొన్న 1650 మంది అధికారులు - శాంతి భద్రతలు, మహిళలు, చిన్నారులపై నేరాల నియంత్రణ, సైబర్ క్రైమ్, బ్లేడ్, గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట, సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాల కట్టడిపై పోలీసులకు సూచనలు - రాష్ట్రవ్యాప్తంగా పోలీసు స్టేషన్ల పనితీరుపై క్షేత్రస్థాయిలో ఎస్ హెచ్ ఓలు, ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు



# ఎస్ ఐ ఆర్ ముసాయిదా జాబితాలో క్లైములు మరియు అభ్యంతరలపై దరఖాస్తులను నిర్దేశించిన సమయంలో గా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి

**ఏలూరు బ్యూరో చీఫ్, ఆగష్టు, 12 నంది పత్రిక :** జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 లో ముసాయిదా జాబితాలో క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలపై అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 ముసాయిదా జాబితాలో అందిన క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల పరిష్కారంపై ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 ముసాయిదా జాబితాలో అందిన క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలపై అందిన అర్జీలకు సంబంధించి అర్జీదారులకు నోటీసులు అందించాలని, నోటీసులు అందుకున్న అర్జీదారులు నుండి వివరాలు తీసుకోవాలన్నారు. నోటీసులపై నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.




# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

### జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి



**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగష్టు, 12 నంది పత్రిక :** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై బుధవారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో అధికా రులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవనాలు, గృహ నిర్మాణ, జలధార-జలహారతి , అటవీ శాఖ, విద్యా, గ్రామీణాభివృద్ధి , స్వచ్ఛపదం, గిరిజనాభివృద్ధి తదితర శాఖల ద్వారా చేపట్టిన పథకాలపై శకటాలను రూపొందించి ప్రదర్శించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు పురోగతి, ఐసిడిఎస్, వ్యవసాయ యాంత్రీకరణ, పశుసంవర్ధక శాఖ, డిఆర్డిఏ, మెప్మా, తదితర శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటుచేయాలన్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యత పెంపొందించేలా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించేందుకు పంపే జాబితాలో ఎటువంటి కేసులు, క్రమశిక్షణా చర్యలు లేని వారిని సిఫారసు చేయాలన్నారు. ప్రోటోకాల్ ననుసరించి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, డిఎఫ్ఓ పి .వి. సందీప్ రెడ్డి, డిఆర్ఓ ఎం. శ్రీదేవి, జిల్లాపరిషత్ సీఈఓ జగదాంబ, డిపిఓ మల్లికార్జునరావు, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, డిఎంహెచ్ఓ డా.శోభ, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ట్రాన్స్కో ఎస్ఈ అంబేద్కర్ , డ్వామా పిడి కె. వి. సుబ్బారావు, సిపిఒ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# సీఎంఆర్ రైస్ సరఫర గడువు లోగా పూర్తి చేయాలి



రబీ 2024-25 సీజన్ కి సంబంధించి సీఎంఆర్ రైస్ సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ బి శ్రీరాములు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ బి శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో సిఎంఆర్ రైస్ డెలివరీ పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు మాట్లాడుతూ,రబీ 2024-25 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సకాలంలో అందించాలని, సీఎంఆర్ సరఫరాలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, గడువులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని



రైస్ మిల్లులలో ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారం రా రైస్, పాలిష్ రైస్ నాణ్యత లోపం వంటి సమస్యలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా త్వరితగతిన సి.ఏం.ఆర్. ను గడువు లోగా పూర్తి చేయుటకు ఎఫ్.సి. ఐ అధికారులకు సూచించారు. రైస్ మిల్లర్లకు సంబంధించి రోజు వారీగా రిజిస్టర్ నమోదు చేయాలని, గన్ని సంచుల కోతలు, నెంబర్స్ నమోదు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులులక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

కామారెడ్డి జిల్లా బాన్సువాడప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. బుధ వారం బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంతో పాటు విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక శిక్షణ బృందం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ అధ్యాపకులకు బోధనా నైపుణ్యాలు, ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలను అధ్యాపకులు తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించి, వారి స్థాయికి అనుగుణంగా బోధనా విధానాలను అవలంబించాలని అధ్యాపకులకు సూచించారు. ఆధునిక బోధనా పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో ఆసక్తి, సృజనాత్మకత పెంపొందేలా బోధన కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను అందిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ప్రతి విద్యార్థి తనకు ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దానిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్య, పోటీ పరీక్షల్లో రాణించేలా అధ్యాపకులు విద్యార్థులకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలని పేర్కొన్నారు. ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు అధ్యాపకులు అంది స్తున్న బోధన, మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను



సాధించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాధికారి సలామ్, హైదరాబాద్ నుంచి వచ్చిన శిక్షణ బృందం సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్లం టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ



కామారెడ్డి జిల్లాబాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు, జూనియర్ కళాశాల (బాలికల)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకులంలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతులు, భోజనం, పరిశుభ్రత తదితర అంశాలను వారు పరిశీలించారు.

**విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, ఎస్పీ**

గురుకుల తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినులతో ఒకే చోట కూర్చొని భోజనం చేస్తూ, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, రుచి, మెనూ అమలు, పరిశుభ్రతపై స్వయంగా తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉందని విద్యార్థినులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందేలా చూడాలని, భోజన తయారీ ప్రదేశం, వంట సామగ్రి, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.

**తరగతి గదులు, రికార్డుల పరిశీలన**

కళాశాలలోని తరగతి గదులను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి చదువులు, విద్యా ప్రగతి, కళాశాలలో అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో బోధనా విధానం, బ్లాక్‌బోర్డుపై రాసిన పాఠాలు, విద్యార్థుల విద్యా ప్రగతి, కళాశాల రికార్డులు, నివేదికలు, విద్యార్థులు సాధించిన ట్రోఫీలను పరిశీలించారు. అధ్యాపకులతో విద్యార్థుల విద్యా ప్రగతి, బోధనా పద్ధతులు, పరీక్షల ఫలితాలపై చర్చించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, ఉన్నత విద్యకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.

**మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

కళాశాల ఆవరణ, విద్యార్థినుల వసతి సౌకర్యాలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం, పోషకాహారం, మెరుగైన వసతులు అందించడం అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి, డీసీఓ, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, గిర్దావర్, జీపీఓ, పంచాయతీ కార్యదర్శి తదితర అధికారులు పాల్గొన్నారు.

# యువత తమ హక్కులను తెలుసుకోవాలి

యువత తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, ఇతరుల హక్కులను గౌరవిస్తూ సమాజ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవం--2026 సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి. పుష్పలత ఆదేశాలతో, సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. లక్ష్మణాచారి సమన్వయంతో జాగృతి స్కీమ్--2025లో భాగంగా 'ఎంపవర్డ్ యూత్' (సాధికారిత యువత) ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చింతోజు భాస్కర్ మాట్లా డుతూ.. యువతలో చట్టపరమైన అవగాహన పెంపొందిం చడంతో పాటు హక్కులు, బాధ్యతలపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ సహా యం పొందే విధానం, అందుబాటులో ఉన్న న్యాయ సేవలు,




సమాజంలో బాధ్యతాయు తమైన పౌరులుగా వ్యవహరించాల్సిన ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.జాగృతి స్కీమ్--2025 ద్వారా యువతను న్యాయపరంగా, సామాజికంగా, బాధ్యతాయుతంగా సాధికారులను చేయడం, వారికి న్యాయ సేవలు మరియు అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలపై అవగా హన కల్పించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఎన్. రమాదేవి, లోక్ అదాలత్ సభ్య లు, న్యాయవాది గుర్రం ఆంజనేయులు, న్యాయవా దులు కుంట శ్రీనివాస్, అరుణ రాఘవ పురం, బూర మధుసూదన్, పారా లీగల్ వాలంటీర్ మోర శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి



**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 12 నంది పత్రిక** ఇంటింటికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు" కార్యక్రమంలో భాగంగా మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి నాయుడుపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా వార్డు నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా పారదర్శకంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను తెలుసుకోవడమే ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.అనంతరం వార్డు నాయకులు, మహిళలు, ప్రజలు ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రజలతో మమేకమై ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యేను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏరియాలో ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపునకు కౌన్సిలింగ్ నిర్వహణ

బుదవారంన, సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపు సంబంధిత కౌన్సిలింగ్ కార్యక్రమం బుధవారం రుద్రంపూర్ లోని ఆర్ సి ఓ ఏ క్లబ్‌లో సీనియారిటీ ప్రామాణికంగా నిర్వహించబడింది. ఈ కౌన్సిలింగ్ లో ఎన్సీ ఎంసీ,ఎంహెచ్, సీ2 ,టి2, ఎండి, ఎన్బి,ఏ- టైప్, క్వాటర్స్ కేటాయింపు సంబందిత కౌన్సిలింగ్ ప్రక్రియ మొత్తం యజమాన్యం , కమిటీ సభ్యులు యూనియన్ ప్రతినిధులు సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించబడింది. క్వార్టర్స్ కేటాయింపుకు సంబంధించిన విధానాలు, అర్హతలు, ప్రాధాన్యత క్రమం తదితర అంశాలపై అధికారులచే ఉద్యోగులకు వివరించబడింది. మొత్తం 59 మంది కొత్తగూడెం ఏరియాకు చెందిన ఉద్యోగులు కౌన్సిలింగ్ నమోదు చేసుకున్నారు. ఇందులో 14 మంది క్వార్టర్స్‌ను ఎంపిక చేసుకున్నారు , 36 మంది గైర్హాజరు కాగా, 9 మంది ఆసక్తి చూపలేదు.. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఎం. గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, ఏజీఎం (సివిల్) రామకృష్ణ , డివైపిఎం జి. హరీష్, ఏ ఐ టి సిబ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య, ఐ ఎన్ టి సివైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూంపల్లి నేతాజీ యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో నేతాజీ యువజన సంఘం 40 వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షతగా రుస్తుం రమేష్ క్యాషియర్ గా కోడలి పవన్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నేతాజీ యువజన సంఘం 40వ వార్షికోత్సవం సందర్భంగా మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు నేతాజీ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తోంది.

వెంకటేశం భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చిన ఆయన.. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, న్యాయం జరిగే వరకు వారి వెంటే ఉంటామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వెంకటేశం మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఘటన వెనుక ఉన్న అసలు కారణాలు, బాధ్యులు మరియు సూత్రధారులను వెలుగులోకి తీసుకురావాలని పోలీసులను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు. "రాజకీయంగా ఎదుర్కోవాలంటే ఎన్నికల్లో తలపడాలి, విమర్శలు చేయవచ్చు, కేసులు కూడా పెట్టవచ్చు.. కానీ సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువులుగా మార్చడం ఎంతమాత్రం సరికాదు" అని మండిపడ్డారు. వెంకటేశం కేసులో కొంతమంది కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ, వారు కేవలం పాత్రధారులు మాత్రమేనా? అసలు సూత్రధారులు ఎవరన్నది దర్యాప్తులో తేల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెబుతున్నప్పటికీ, ఇద్దరిని రిమాండ్‌కు పంపించి, ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడంపై ఆయన పలు అనుమానాలు వ్యక్తం చేశారు.

# ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు



శ్రీ ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఆషాఢ మాస బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పలు సాంస్కృతిక కార్యక్ర మాలను ప్రదర్శించారు. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ విద్యార్థులు నిర్వహిం చిన కార్యక్ర మాలు ఆకట్టుకు న్నాయి. సంప్రదా య నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయాలనే ఉద్దేశంతో బోనాల వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

## తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలి



భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువతకు పిలుపునిచ్చారు. దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 13న మధ్యాహ్నం 2.30 గంటలకు ఐడీపీఎల్ ఎక్స్ రోడ్డు నుంచి కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వరకు తిరంగా ర్యాలీ కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డి. గిరివర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ర్యాలీలో సుమారు 500 మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేముల రమేష్, పులి బలరాం, మణి, రావుల పృథ్వీ, నాగదీప్‌గౌడ్, విజయ్, నల్ల జైశంకర్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ర్యాలీ సందర్భంగా శాంతియుతంగా, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు, పోలీసుల సూచనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. 'దేశభక్తిని చాటుదాం.. తిరంగాను గౌరవిద్దాం.. ర్యాలీని విజయవంతం చేద్దాం' అని పిలుపునిచ్చారు.

## తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లు కేటాయించండి..

బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఏదాది క్రితమే సర్వే పూర్తి.. మంజూరులోనే జాప్యం**

రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్--2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏదాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు.

**ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం**

పీఎంఏవై-జీ+ కింద ఇచ్చే కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు.

**తెలంగాణ పర్యటనకు రావాల్సిందిగా ఆహ్వానం**

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి పీఎంఏవై-జీ+ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వంశీ కృష్ణ, సురేష్ షెట్కార్, రఘురాం రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.ఎల

# "పిల్లల పళ్లెంలో పోషకాహారం.. రైతు చేతిలో మార్కెట్

**తెలంగాణలో కొత్త ఆలోచనకు ఇదే సమయం"**

**పాఠశాల భోజనం కేవలం సంక్షేమ పథకం కాదు.. ఒక తరం భవిష్యత్తును నిర్మించే పెట్టుబడి**

**ఒక విద్యార్థి పాఠశాలకు ఎందుకు వస్తాడు? చదువు కోసం.**

**కానీ అతను ఆకలితో ఉంటే చదువుపై ఎంత దృష్టి పెడతాడు?**

ఇదే ప్రశ్నకు సమాధానంగా దేశంలో మధ్యాహ్న భోజన పథకాలు రూపుదిద్దుకున్నాయి. అయితే కాలం మారింది. ఇప్పుడు పిల్లలకు కేవలం కడుపు నింపే భోజనం కాదు.. పోషక విలువలున్న ఆహారం, నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలు అందించాల్సిన అవసరం ఉంది.

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల భోజన పథకంలో స్థానిక రైతుల నుంచి నేరుగా కూరగాయలు కొనుగోలు చేసే దిశగా అడుగు వేయడం చర్చించాల్సిన అంశం.

మధ్యవర్తులను తగ్గించి రైతుల నుంచి నేరుగా కూరగాయలు సేకరించడం ద్వారా ఒకవైపు విద్యార్థులకు తాజా ఆహారం అందించడంతో పాటు మరోవైపు రైతులకు స్థిరమైన మార్కెట్ కల్పించే అవకాశం ఉంది.

ఇది కేవలం ఒక కొనుగోలు విధానం కాదు. సరిగ్గా అమలు చేస్తే "రైతు పొలం నుంచి విద్యార్థి పళ్లెం వరకు" ఒక కొత్త స్థానిక ఆహార వ్యవస్థకు తెలంగాణ ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది.

**ఆకలి మీద గెలవకుండా విద్యలో విజయం సాధించగలమా?**

విద్యా వ్యవస్థలో పాఠ్యపుస్తకాలు, తరగతి గదులు, డిజిటల్ బోధన ఎంత ముఖ్యమో విద్యార్థి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పాఠశాల విద్యలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి అంశాలపై దృష్టి పెట్టింది. విద్యాశాఖపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ప్రభుత్వం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన కార్యక్రమాలను బలోపేతం చేయడం, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడం, కేంద్ర వంటశాలల ఏర్పాటుపై కూడా దృష్టి పెట్టింది. 2026 జూన్‌లో 1,302 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో అల్పాహారం, పాలు/రాగి కార్యక్రమాలను ప్రారంభించే ప్రణాళిక అమల్లోకి వచ్చింది. 1.44 లక్షలకుపైగా విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. అలాగే ఎంపిక చేసిన 33 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ప్రారంభించారు.

ఇది సరైన దిశలో తీసుకున్న అడుగు.

ఎందుకంటే ఆకలితో ఉన్న విద్యార్థికి ముందుగా ఆహారం కావాలి.. ఆ తర్వాతే అక్షరం.

**కానీ అసలు ప్రశ్న -- పళ్లెంలో ఏముంది?**

మధ్యాహ్న భోజనం అంటే అన్నం, పప్పు, కూరతో సరిపెట్టే రోజులు పోయాయి.

నేటి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు వంటి పోషక పదార్థాలు అవసరం.

తెలంగాణలో ఇప్పటికే విద్యార్థులకు గుడ్లు, ఇతర పోషకాహార అంశాలను అందించే విధానాలు ఉన్నాయి. ఉదాహరణకు మంచిర్యాల జిల్లా అధికారిక విద్యా సమాచారంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వారానికి మూడుసార్లు గుడ్లు అందిస్తున్నట్లు, మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం ఉపయోగిస్తున్నట్లు పేర్కొంది.

అయితే ఇక్కడి నుంచి మరో అడుగు ముందుకు వేయాలి. "పథకం అమలు అవుతోందా?" అనే ప్రశ్న నుంచి "పథకం ద్వారా పిల్లలకు నిజంగా పోషకాహారం అందుతోందా?" అనే ప్రశ్నకు మారాలి. ఇదే ఇప్పుడు తెలంగాణ విద్యా విధానానికి అవసరమైన తదుపరి దశ.

**రైతుకు మార్కెట్.. విద్యార్థికి పోషకాహారం**

ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది, లక్షలాది విద్యార్థులకు ప్రతిరోజూ భోజనం అవసరం. మరోవైపు తెలంగాణలో వేలాది మంది రైతులు కూరగాయలు పండిస్తున్నారు.

ఒకరి దగ్గర ఉత్పత్తి ఉంది. మరొకరి దగ్గర నిరంతర డిమాండ్ ఉంది. మధ్యలో మాత్రం అనేక దశల మార్కెట్ వ్యవస్థ ఉంది.

అందుకే ప్రభుత్వం రైతుల నుంచి నేరుగా కూరగాయలు కొనుగోలు చేసే విధానాన్ని సక్రమంగా అమలు చేస్తే అది రైతుకు మార్కెట్ భద్రత, విద్యార్థికి తాజా కూరగాయలు అనే ద్వంద్వ ప్రయోజనాన్ని అందించగలదు. తాజా విధానంలో మధ్యవర్తులను తగ్గించడం,

రైతులకు మెరుగైన ధర, విద్యార్థులకు తాజా-- పోషక ఆహారం అందించడం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి.

ఇది నిజంగా అమలు కావాలంటే మాత్రం కాగితాలపై నిర్ణయాలు సరిపోవు.

**రైతు నుంచి నేరుగా కొనుగోలు ఎలా చేయాలి?**

ఇక్కడ ప్రభుత్వం ఒక పటిష్టమైన వ్యవస్థను రూపొందించాలి.

-"రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రాధాన్యం ప్రతి జిల్లాలో ఉన్న ఎఫ్‌పీవోలు, రైతు సంఘాలు, సహకార సంఘాల ద్వారా కూరగాయల సేకరణ చేపట్టవచ్చు.



-"వారానికి అవసరమైన కూరగాయల జాబితా పాఠశాలల సంఖ్య, విద్యార్థుల సంఖ్య ఆధారంగా ముందుగానే అవసరాలను అంచనా వేయాలి.

-"స్థానిక రైతులకు ముందస్తు సమాచారం "ఏ కూరగాయ ఎంత అవసరం?" అనే సమాచారం రైతులకు ముందుగానే అందితే వారు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సాగు చేసుకోవచ్చు.

-"డిజిటల్ చెల్లింపులు రైతు ఖాతాలోకి నేరుగా డబ్బు జమ కావాలి. మధ్యవర్తులు తగ్గితే రైతుకు వచ్చే ధరలో పారదర్శకత పెరుగుతుంది.

-"నాణ్యతకు ప్రత్యేక వ్యవస్థ పిల్లల కోసం కాబట్టి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు.

**ఇక్కడ మరో పెద్ద సవాల్ ఉంది -- నాణ్యత**

ప్రభుత్వ పథకాల్లో అత్యంత ముఖ్యమైన అంశం "ఎంత ఖర్చు చేశాం?" కాదు.. "ఎంత నాణ్యత ఇచ్చాం?" ఒక పాఠశాలకు భోజనం చేరిందా? చేరింది. కానీ ఆ భోజనం నాణ్యమైనదా? అది అసలు ప్రశ్న. గతంలో తెలంగాణలో పాఠశాల మధ్యాహ్న భోజనాల నాణ్యత, పరిశుభ్రతపై సమస్యలు కూడా వెలుగులోకి వచ్చాయి. అందువల్ల కొత్త విధానంలో ఆహార నాణ్యత, వంటగదుల పరిశుభ్రత, నిల్వ, రవాణా, నీటి నాణ్యత వంటి అంశాలకు కఠినమైన పర్యవేక్షణ అవసరం.

పిల్లల భోజనం విషయంలో "పర్లేదు" అనే పదానికి చోటు ఉండకూడదు.

కేంద్రీకృత వంటశాలలు -- పరిష్కారమా?

ప్రభుత్వం ఇప్పటికే పెద్ద స్థాయిలో కేంద్ర వంటశాలల ఏర్పాటును పరిశీలిస్తోంది. రెండు నియోజకవర్గాలకు ఒక కేంద్ర వంటశాల ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచనలు ఇచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది.

ఇది పెద్ద స్థాయిలో అమలు చేస్తే ఖర్చు తగ్గే అవకాశం ఉంది.

కానీ ఒక ప్రమాదం కూడా ఉంది.

కేంద్రం పెద్దదైతే దూరం కూడా పెద్దదవుతుంది.

వంటశాల నుంచి పాఠశాలకు భోజనం చేరే సమయం పెరిగితే నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంటుంది.

అందుకే కేంద్ర వంటశాలలతో పాటు:

-సరైన రవాణా

-వేడి ఆహారం సరఫరా

-సమయపాలన

-నాణ్యత పరీక్ష

పాఠశాల స్థాయి పర్యవేక్షణ తప్పనిసరి.

**జూనియర్ కాలేజీలకు మధ్యాహ్న భోజనం -- ఎందుకు ముఖ్యమంటే?**

ఇప్పటి వరకు మధ్యాహ్న భోజన పథకం ప్రధానంగా పాఠశాల విద్యార్థులతో అనుసంధానమై ఉంది.

కానీ 16--18 ఏళ్ల వయసులో ఉన్న ఇంటర్మీడియట్ విద్యార్థులపై కూడా పోషకాహారం ప్రభావం ఉంటుంది.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను తీసుకురావడం ఈ కోణంలో ముఖ్యమైన మార్పు. రాష్ట్రంలోని 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులకు ఈ పథకాన్ని విస్తరించే ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించింది.

ఇది కేవలం సంక్షేమం కాదు .పేద కుటుంబానికి చెందిన విద్యార్థి ఇంటి ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు మానకుండా ఉండేందుకు ఇది ఒక పరోక్ష విద్యా పెట్టుబడి.

**విద్యలో అసలు పోటీ -- ప్రైవేట్‌తో కాదు, అవకాశాల్లో ఉండాలి**

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం, డిజిటల్ బోధన, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, నైపుణ్య విద్య వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. విద్యాశాఖ సమీక్షలో 1 నుంచి 10వ తరగతి వరకు సిలబస్ను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్చడం, పాలిటెక్నిక్ విద్యను ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై కూడా ఆదేశాలు ఇచ్చారు.

అయితే విద్యార్థికి మంచి పుస్తకం ఇచ్చి, మంచి భోజనం ఇవ్వకుండా ఉంటే వ్యవస్థ అసంపూర్ణం.

అలాగే మంచి భోజనం ఇచ్చి, మంచి బోధన ఇవ్వకపోయినా ప్రయోజనం లేదు.

అందుకే ఆహారం ० ఆరోగ్యం ० విద్య ० నైపుణ్యం ఈ నాలుగింటినీ ఒకే విధానంలో చూడాలి.

బడ్జెట్‌లో విద్యకు డబ్బు పెడితేనే సరిపోతుందా?

తెలంగాణ 2026--27 బడ్జెట్‌లో పాఠశాల విద్య, ఉన్నత విద్యతో పాటు అనేక విద్యా పథకాలకు కేటాయింపులు ఉన్నాయి. ప్రభుత్వ అధికారికంగా బడ్జెట్ పత్రాలను అందుబాటులో ఉంచింది. పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, పాలు వంటి కార్యక్రమాలకు ప్రత్యేక కేటాయింపులు కూడా బడ్జెట్‌లో ఉన్నాయి.

కానీ ప్రజలు ఇకపై ఒక కొత్త ప్రశ్న అడగాలి: "బడ్జెట్‌లో ఎంత కేటాయించారు?" కంటే "కేటాయించిన డబ్బుతో పిల్లల జీవితాల్లో ఎంత మార్పు వచ్చింది?"

అదే అసలు కొలమానం.

తెలంగాణ ప్రభుత్వం ఈ విధానాన్ని మరింత బలోపేతం చేయాలంటే:

ಲిరైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని ప్రతి జిల్లాలో విస్తరించాలి.

ಲిఎఫ్‌పీవోలు, రైతు సంఘాలను భాగస్వామ్యం చేయాలి.

ಲిపాఠశాలల వారీగా పోషకాహార ఆడిట్ నిర్వహించాలి.

ಲిప్రతి నెలా భోజన నాణ్యతపై తల్లిదండ్రుల కమిటీలు నివేదిక ఇవ్వాలి.

-కూరగాయల కొనుగోలులో ధరలు, పరిమాణం, చెల్లింపులను డిజిటల్‌గా నమోదు చేయాలి.

-పిల్లలకు అందుతున్న పోషక విలువలపై ప్రజలకు పారదర్శక సమాచారం ఇవ్వాలి.

-కేంద్ర వంటశాలలతో పాటు స్థానిక వంటశాలల సామర్థ్యాన్ని కూడా ఉపయోగించాలి.

-స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు, చిరుధాన్యాలను మెనూలో పెంచాలి.

-ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో నీరు, వంటగది, భోజనశాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రమాణాలు ఏర్పాటు చేయాలి.

-విద్యార్థుల ఆరోగ్యం, హాజరు, చదువు ఫలితాలపై ఆహార పథకాల ప్రభావాన్ని ప్రతి సంవత్సరం అధ్యయనం చేయాలి.

తెలంగాణ భవిష్యత్తు కేవలం భారీ ప్రాజెక్టులతో నిర్మాణం కాదు.

ఒక రైతు పండించిన కూరగాయ ఒక ప్రభుత్వ పాఠశాల వంటగదికి చేరినప్పుడు..

అక్కడ వండిన పోషకాహారం ఒక విద్యార్థి పళ్లెంలోకి వచ్చినప్పుడు..

ఆ విద్యార్థి ఆరోగ్యంగా తరగతి గదిలో కూర్చున్నప్పుడు..

అతను మంచి విద్యను పొందినప్పుడు..

ఆ విద్యతో ఒక ఉద్యోగం సంపాదించినప్పుడు..

లేదా ఒక కొత్త ఉపాధిని సృష్టించినప్పుడు..

అక్కడే నిజమైన తెలంగాణ నిర్మాణం జరుగుతుంది.

అందుకే పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని కేవలం ఒక సంక్షేమ పథకంగా చూడకూడదు.

ఇది రైతుకు మార్కెట్.

ఇది విద్యార్థికి పోషకాహారం.

ఇది కుటుంబానికి భరోసా.

ఇది విద్యకు పునాది.

అన్నింటికంటే ముఖ్యంగా.. ఇది తెలంగాణ భవిష్యత్తులో పెట్టుబడి.

ప్రభుత్వం రైతు పొలం నుంచి విద్యార్థి పళ్లెం వరకు ఒక పారదర్శకమైన,

నాణ్యమైన వ్యవస్థను నిర్మించగలిగితే..

తెలంగాణలో సంక్షేమం ఒక అడుగు ముందుకు వెళ్లి, అభివృద్ధికి ప్రత్యక్ష సాధనంగా మారుతుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com